వెంకయ్య, కొల్లా

నానాదేశాల మిలిటరీ బలాలు

గుంటూరు, 1941

Record no. 112

Veṅkayya, Kollā

Nānādēśāla militarī balālu

Guṇṭūru

Record no. 112

Bibliographic Record Target


వెంకయ్య, కొల్లా.
నానాదేశాల మిలిటరీ బలాలు : రష్యా - జర్మనీ యుద్ధం / కొల్లా వెంకయ్య. - గుంటూరు : 1941.
iv, 78 p. ;15 cm
Record no. 112

Veṅkayya, Kollā.
Nānādēśāla militarī balālu : Raṣyā - Jarmanī yuddhaṃ / Kollā Veṅkayya. - Guṇṭūru : 1941.
iv, 78 p. ;15 cm
Record no. 112

నానాదేశాల
మిలిటరీ బలాలు

రష్యా - జర్మనీ యుద్ధం

కొల్లా వెంకయ్య, బి. ఏ.,



పరిచయం

ప్రపంచ పెట్టుబడిదారీ విధానం వికృతరూపందాల్చి, అవసానావస్థలోనుండికూడా తన అస్తిత్వాన్ని నిలబెట్టుకోటానికి సోవియటు రష్యాపైన క్రూర దాడిని సాగించింది. రష్యాలో సోషలిస్టు ప్రభుత్వం స్థాపించి 23 సంవత్సరాలే అయినా యీ స్వల్పకాలంలో నూతన ప్రభుత్వం పెట్టుబడిదారీవిధానాన్ని, దానితోపాటు దారిద్ర్యాన్ని, అవిద్యను, నిరుద్యోగాన్ని ఆమూలాగ్రంగా నిర్మూలించి, నూతన విజ్ఞానాన్ని, నాగరికతను సృష్టించి ప్రపంచ కష్టజీవులకు ఆశాజ్యోతిగా నిలిచింది. సోవియటులో జరుగుచున్న అమోఘమైన ఆర్థిక, రాజకీయ, సాంఘిక, వైజ్ఞానిక పరిణామాలకు వైజ్ఞానిక శిఖామణులైన బెర్నార్డ్‌షా, సిడ్నీవెబ్, డి. ఎన్. ప్రిట్, ప్రొఫెసర్ హాల్డేన్, ప్రొఫెసర్ లెవీ మొదలైనవారి ప్రశంసావాక్యాలే ప్రబల నిదర్శనం.

సోవియటు రష్యాలో 20 కోట్లమంది కష్టజీవులు ప్రపంచమంతా దిగ్భ్రమచెందేలాగు 23 సంవత్సరాలపాటు శ్రమపడి నిర్మించుకున్న సోషలిస్టు సౌధమును నిర్మూలించుటకును, ప్రపంచ పెట్టుబడిదారీవిధానాన్ని నిలబెట్టుటకును జర్మన్ ఫాసిజం సోవియటుమీద ఘాతుక మారణ[illegible]. జర్మన్ ఫాసిజం సోవియట్‌ను నిర్మూలించే ప్రయత్నంయందు పెట్టుబడిదారీ దేశాలన్నీ లోలోన సంతోషిస్తున్నాయనడానికి సందేహంలేదు.

ఈ మహాయుద్ధంలో సోవియట్ విజయం
తీరుతుంది. ఈ విజయం తన బ్రహ్మాండమైన మిలిట
మీదనేగాక, పెట్టుబడిదారీ నిరంకుశంక్రింద కుమిలిప
ప్రపంచ కష్టజీవుల విప్లవ పోరాటాలమీద కూడా ఆధా
యున్నది. విప్లవజ్వాలలు ముఖ్యంగా యూరపులో ప్రజ్వరిల్లే
సమయం ఆసన్నమవుతున్నది. విప్లవ విజయానంతరంగాని
పెట్టుబడిదారి విధానం అడుగంటి ప్రపంచంలో సోషలిస్టు సమా
జానికి పునాది నిర్మింపబడదు.

మధ్య తరగతి ప్రజల్లో ఫాసిస్టు జర్మనీ యెడల వె
వ్యామోహం రేకెత్తింది. అమానుషమైన ఘాతుకచర్యలతో
జర్మనీ సాధించిన బందిపోటు విజయాలకు ఉబ్బితబ్బిబ్బై పోత
న్నారు. జర్మనీ, ఇటలీ దేశాల్లోను, ఆక్రమిత దేశాల్లో కూడ
ప్రజాసామాన్యం మీద గావించుచున్న ఫాసిస్టు క్రూ
చర్యలు, హత్యాకాండ, ప్రజల ఆక్రందనాలు, హాహాకారాల
ఆకలి బాధలు వీరికి అవగతం కాలేదు కాబోలు. ఫాసిస్టు
యింపీరియలిస్టు విజయాలు మానవ నాగరికతకు, మానవ
ఖ సౌఖ్యాలకు వినాశన హేతువని విజ్ఞానవేత్తలంతా
పెట్టుతున్నారు. నాజీ జర్మనీ యెడల కలిగిన నిర్హేతుక
మోహాన్ని ప్రజలు విడనాడుతారని ఆశిస్తున్నాను.

'మాక్స్ వెర్నర్' అను ప్రఖ్యాత జర్మన్ మిలిటరీశాస్త్ర
జ్ఞుడు 1939లో వ్రాసిన "నానాదేశాల మిలిటరీ బలాలు" అనే
గ్రంథంనుంచి క్రోడీకరించిన సారాంశమే యీ పుస్తకంలో

పబడ్డది. ఈ గ్రంథములో ప్రధాన దె
స్త్రా, సోవియటు రష్యా, జర్మనీతో తులతూగ
విషయాల్లో మిగులుతుందని కూడా నిరూపించా

సోవియటు రష్యా అవలీలగా జర్మనీ చేత ఓడి
బడుతుందని దురభిప్రాయపడి దుష్ప్రచారం సాగించిన మిలి
టరీ అధికారులు, యీ యుద్ధంలో రష్యా ప్రదర్శించుచున్న
అసమానమైన మిలిటరీ శక్తిని, చాకచక్యతను, అకుంఠిత ధైర్య
సాహసత్యాగాలను చూచి విస్మయ పడుతున్నారు. ఉదహార
కు ఒక ఫాసిస్టు నాయకుడన్న వాక్యాలు తెలుసుకొందాం:
మనం సాగిస్తున్న బోల్షెవిక్ వ్యతిరేక యుద్ధంలో గరిష్టబలం
శత్రువుతో యెదుర్కొంటున్నాం. జర్మనీ యిలాంటి
వు నెన్నడూ యెదుర్కొనలేదు. ఇది జర్మనీకి చావు
కుల పోరాటం." సోవియటుకు పరమశత్రువైన ఫిన్‌లెండు
ప్రభుత్వం రేడియోద్వారా యిలా చాటింది: "మనశత్రు
చూపుచున్న ప్రతిఘటనాశక్తిని మనం గౌరవింపక తప ు.

జర్మన్, ఇటలీ పత్రికలు తరచుగా తమ వి
గూర్చి అనుమానాస్పదమైన ప్రకట
యూరప్‌నంతా తన ఆధీనంలో వుం
సైనికబలంతో రష్యాపై ఆకస్మిక
రష్యా చలించకపోవడమేగాక అపరిమిత శక్తితోను
ల్పంతోను శత్రువును సర్వనాశన మొనర్చుచున్న
రష్యా కనీస నష్టంతో శత్రువుకు విపరీత లు

జేస్తున్నది. యుద్ధగమనంలో సోవియటును నాశన మొనర్ప ప్రయత్నించే యితర పెట్టుబడిదారీ దేశాల మిలిటరీదాడులను నిర్మూలించుటకును, ఆయా దేశాల్లో చెలరేగే విప్లవాలకు సహాయాన్నందించుటకును తన సైనిక, ఆయుధ బలాలను యుద్ధారంభంలోనే వ్యయపర్చకోక, భద్రంచేసుకుంటుంది. విప్లవాలు చెలరేగే తరుణంలో సోవియటు బ్రహ్మాండమైన తిరుగుదాడులు జయప్రదంగా చేయటానికి అవకాశమేర్పడుతుంది. నైతికబలం లేని నాజీ సేనలలో సోవియటు రష్యా మున్ముందు చేయనున్న తిరుగుదాడులవల్ల యిదివరకే బయల్పడిన అవినీతి, గాభరా, క్రమంగా ప్రబలమై ఫాసిస్టు ఓటమికి దారితీస్తాయి. వివిధదేశాల్లోని విప్లవాలు యీ ఓటమికి మరింత దోహదమిస్తాయి.

అవసర సమయంలో విషయపరిజ్ఞానాన్నిచ్చే యీ పుస్తకాన్ని ఆంధ్రలోకాని కందించినందుకు గ్రంథకర్తను అభినందించాలి. ఈ పుస్తకంవల్ల సోవియటు మిలిటరీ శక్తియెడల దాని పవిత్రాశయాల యెడల ప్రజల్లో వ్యాప్తమైయున్న శంకలన్నీ నివారణ అవుతాయని నమ్ముతున్నాను.

[illegible]ూరు,
9-1941.

పత్రాప రామసుబ్బయ్య.

నానాదేశాల మిలిటరి బలాలు

యూరపులో సంగ్రామసన్నాహాలు

ప్రథమ సామ్రాజ్యవాదయుద్ధము - ఫలితాలు:

యంత్రయుగము. యంత్రాలు కష్టజీవుల శ్రమఫలితాలే. కాని శ్రమజీవులకు వాటిపై పెత్తనంలేదు. పెట్టుబడిగల కొద్దిమంది మాత్రమే వాటి కధికారులయ్యారు. కాబట్టి దీన్ని పెట్టుబడిదారీ యుగమంటారు. పెట్టుబడిదారులు యంత్రసాలభ్యాన్ని వుపయోగించి, లాభాలు గడించి, పెట్టుబడి నభివృద్ధిచేయటానికి తమ లాభాలను, పెట్టుబడిని కాపాడుకోటానికి విశ్వప్రయత్నాలు చేస్తారు, చేస్తున్నారు. ఈలాభాలకొరకే తమలో తాము పోటీలుపడి, యుత్పత్తి నభివృద్ధిజేస్తున్నారు. యుత్పత్తినించి నంతమాత్రాన లాభంలేదు. తయారైన సరకులనమ్ముకోవాలి; ముడిపదార్థాలను కొనాలి; మరలయుత్పత్తి సాగించాలి. యుత్పత్తైన సరకులను అమ్ముకోటానికి, ముడిసరకులను కొనడానికి మార్కెట్లు కావాలి. ఇందు కుపయోగపడే దేశాలపై బడి పశుబలంతో వశపరుచుకున్నారు. బలహీనదేశాలను ఆక్రమించారు. కొత్త భూభాగాలను కనిపెట్టారు. అన్నిటిని చీట్లపేకముక్కల్లాగ పెట్టుబడిదారులు తమలో తాము పంచుకున్నారు. ప్రభుత్వాధికారాన్ని వుపయోగించి, తదితరదేశ సరకులను రాకుండాచేసి, తాము తయారుచేసిన సరకులను వలసదేశ ప్రజలపై రుద్దటం, వలసదేశ ప్రజలు కష్టించి, పండించిన ముడిసరకులను పరదేశీయు లెవ్వరూ కొనకుండాజేసి, కారుచౌకకు దోచుకెళ్ళటం ప్రారం

...ంచారు. లాభాలకోరకు పోటీలుపడి సాగించుచున్న అధికయుత్పత్తి నమ్ముకోటానికి తమకున్న వలసదేశాలు చాలనప్పుడు మార్కెట్లకోసము పోటీలుపడి సైనికసన్నాహాలు చేశారు. విశాలసామ్రాజ్యా లున్నవారు తమ సామ్రాజ్య రక్షణకు, మార్కెట్లు చాలనివారు తమ సామ్రాజ్య విస్తరణకు యుద్ధాలకు దిగారు. వీటినే సామ్రాజ్యవాద యుద్ధాలంటారు. తిండి లేని అమాయికప్రజలను 'దేశరక్షణ' అనే నల్లమందు పోసి, యుద్ధరంగాలలోకి తరుముతారు. వారి ప్రాణాలను పణంగా ఒడ్డుతారు. పోటీపడి మారణయంత్రాలను తయారుచేసి సర్వ సంపత్తిని, కోట్లమంది బీదప్రజలను యీమారణ యంత్రాల కాహుతిచేసి, అర్థికక్షోభలను అంటువ్యాధులను కరువుల్ని తెచ్చిపెట్టారు. ఈమానవసంఘు ఆక్రందనాలు ప్రజావిప్లవాలకు దారితీస్తాయి. ఇది పెట్టుబడిదారీయుగ చరిత్రాక్రమము.

ప్రపంచంలో యూరోపు పెట్టుబడిదారులు ముందంజ వేశారు. కొత్త భూభాగాలను, కొత్తమార్గాలను గాలించి వెతికారు. డచ్చి, పోర్చుగల్, స్పెయిన్, ఫ్రెంచి, బ్రిటిషు పెట్టుబడిదారులు ప్రపంచాన్ని పంచుకున్నారు. ప్రష్యా (జర్మనీ), ఇటలీ దేశాలు 19వ శతాబ్దపు చివరిభాగంలో బిస్మార్కు, మేజినీల నాయకత్వాన పెంపొందిన జాతీయోద్యమాల బలంవల్ల, స్వతంత్రరాజ్యాలైనాయి. 20వ శతాబ్దారంభంనుండి జర్మనీ భూస్వామిదారి ప్రభుత్వం విపరీతసైనికసన్నాహాలు చేసింది. విశాలసామ్రాజ్యాలను సాధించుకొనియున్న బ్రిటిషు ఫ్రెంచి

ప్రభుత్వాలనుండి వలసదేశాలను లాక్కోవలెనను దురుద్దేశ్యంతో కయ్యానికి కాలుదువ్వింది. బ్రిటిషు ఫ్రెంచి పెట్టుబడిదారులు అప్రమత్తతతో నిద్రపోతారా? ఇది ముందే కనిపెట్టి యుద్ధ సన్నాహాలు చేశారు. పోటీలు పడి సాగిస్తున్న యీ మారణ యంత్రాల వుత్పత్తి 1914 సం॥ ఆగష్టు 1వ తేదిన ప్రారంభమైన ప్రథమ సామ్రాజ్యవాద యుద్ధానికి దారితీసింది. ఈ యుద్ధం 1918 నవంబరువరకు హోరాహోరిగా సాగింది. 21 దేశాలు యుద్ధంలోకి లాగబడ్డాయి. అప్పట్లో, ఆ యుద్ధానికిచేసిన సన్నాహాలు, మారణయుద్ధాలవల్ల మానవ సంఘానికి కలిగినహాని అపారమని భావించబడ్డది. రు 55,800 కోట్ల రూపాయలు, వివిధప్రభుత్వాలు ఈయుద్ధానికి ఖర్చుపెట్టాయి. ఈ డబ్బంతా ప్రజలవద్దనుండి దోచుకోబడ్డది. 83 లక్షలమంది యోధులు మారణయంత్రాలకు గురియై ప్రాణాలను కోల్పోయారు. ఒక కోటి ముప్పదిలక్షలమంది వికలాంగులై తమ కష్టశక్తిమీద ఆధారపడి జీవించటానికిగూడ పనికిరాకుండా పోయ్యారు. తమ సరకులకు మందుగుండుసామానులకు ధరలు విపరీతంగా పెంచి, అమెరికా తదితరదేశాల పెట్టుబడిదారులు, కోట్లతరబడి లాభాలను సంపాదించారు. రైతులు, కూలీలు కష్టించిపండించినా, తిండికిలేక బాధపడ్డారు. ముడిసరకుల ధరలు పడిపోవటంవల్ల రైతులబాకీలు పాపంలాగ పెరిగింది. అంటువ్యాధులు, కరువులు ప్రజలపాలిట బడ్డాయి. ఈ అహంకారాలు, అసంతృప్తి రష్యా, బవేరియా, జర్మనీ, హంగేరి

మొదలగు దేశాలలో ప్రజావిప్లవాలకు దోవతీశాయి. రష్యా, బవేరియా దేశాల్లో విప్లవాలు విజయవంతమై సోషలిస్టు ప్రభుత్వాలను స్థాపించుకున్నారు. వివిధ పెట్టుబడిదారీ ప్రభుత్వాలు పోలెండుద్వారా బాల్యావస్థలో యున్న సోవియటు రష్యాను నాశనం చెయ్యాలని, మూడు సంవత్సరాలకాలం యుద్ధాన్ని సాగించాయి. కాని రష్యాశ్రమజీవులు ఓర్పు, పట్టుదల, చాకచక్యము ప్రదర్శించి, ప్రపంచశ్రమజీవుల సహకారంతో తమ రాజ్యాన్ని నిలబెట్టుకున్నారు. సోవియటు బవేరియా పెట్టుబడిదారుల ధాకకు మూడునెలలు మాత్రమే నిలవగల్గింది. ఈ యుద్ధజ్వాలలనుండి శ్రమజీవుల కాశాజ్యోతియైన రష్యా వుద్భవించింది. జర్మనీ. వార్సిలీసు సంధివల్ల రెక్కలు తీసిన పక్షిఅయింది. తమ కన్యాయం జరిగిందనే జర్మనీ పెట్టుబడిదారుల అసంతృప్తి రెండవ సామ్రాజ్యవాద యుద్ధానికి దారిదీసింది. యూరపు రాచకీయాలలోకి సోవియటురష్యా ప్రవేశం పెట్టుబడిదారీ ప్రభుత్వాలన్నింటికి ముఖ్యంగా జర్మనీకి కన్నెర్రగావుంది. ఇది వర్గయుద్ధానికి దారితీసింది.

విదేశాంగనీతి - సైనికబలం

సైనికబలాలు, ప్రభుత్వవిదేశాంగ విధానాలనిర్ణయంలో ముఖ్యపాత్రవహించాయి. ప్రపంచంలో శాంతిస్థాపించాలనే పవిత్రఆశయాన్ని ముందుపెట్టుకొని సోవియటు రష్యా మొదటినుండి పనిచేయ ప్రారంభించింది. కాని తనచుట్టూ లాభాలకొరకు పోటీలు పడుతున్న పెట్టుబడిదారీ ప్రభుత్వాలున్నాయి. పైగా

1920 నుండి పోలెండు బెదరింపులకు దిగింది. ఈ ప్రభుత్వాలను శాంతిభిక్షపెట్టమని వేడుకోవటం, వీనిమీద ఆధారపడి శాంతిని స్థాపించుదామనుకోటం ఆకాశసౌధాలను నిర్మించటమవుతుందని సోవియటు ప్రభుత్వానికి తెలుసు. ప్రజల అవసరాలను తీర్చటానికి యంత్రాల నభివృద్ధిచేస్తూ, స్వసంరక్షణకు సైనికబలాన్ని చేకూర్చటం ప్రారంభించింది 1922 సం॥ నుండి నానాజాతిసమితికి పదేపదే ఆయుధవిసర్జనా కార్యక్రమాలను సూచించి దాని కొరకు పోరాడుతూ వచ్చింది. నానాజాతిసమితిలో ప్రాబల్యంగల బ్రిటిషు, ఫ్రెంచి ప్రభుత్వాలు యీ ప్రతిపాదనను త్రోసిపుచ్చాయి. దూరప్రాచ్యరంగంలో జపాను రష్యాపై కోరలుచాస్తూవుంది. తనకు తప్పనిసరియై 1925 సం॥ నుండి పంచవర్ష ప్రణాలికను మొదలుపెట్టి, సైనికబలాన్ని సంఘటిత పరచనారంభించింది. 1932 సం॥ వరకు సైనికపరిస్థితులు నిశ్చలంగావున్నాయి. దురాక్రమణ సాగించాలనే వుద్దేశ్యంతో జర్మనీ యింకా సైనికసన్నాహాలను ప్రారంభించలేదు. ఆ పరిస్థితులు ఆయుధవిసర్జనా కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రపంచశాంతిని కాపాడటానికి అనుకూలంగా వున్నాయి. కాని సోవియటు ప్రభుత్వం ఎంత మొరపెట్టుకున్ననూ పూంజీదారీ ప్రభుత్వాలు 'ససేమిరా' అన్నాయి. అన్ని దేశాలు పోటీపడి సైనికసన్నాహాలు విపరీతంగా సాగించటం మొదలెట్టాయి. 1932-39 సంవత్సరాల మధ్య సైనికశాస్త్ర పరిజ్ఞానం మారణయంత్రాల వుత్పత్తి అంతులేకుండా వృద్ధిపొందాయి.

పంచవర్ష ప్రణాలికలను ప్రవేశపెట్టి, సోవియటురష్యా సైనికబలాన్ని సమకూర్చుకుంది. రాజకీయంగా స్వసంరక్షణా విధానాన్ని అవలంబించింది. కాని శత్రుప్రభుత్వాలు తమపైదండెత్తితే ప్రతిదాడి (counter-offensive) ని చెయ్యటానికిసిద్ధపడాలి అనే సైనిక విధానాన్ని అవలంబించింది. వార్సైలీసు సంధివల్ల బలహీనపడ్డ జర్మనీ ప్రభుత్వం వలసదేశాలను సంపాయించాలనే ఉద్దేశ్యంతో సైనికసమీకరణ చేసింది. యుద్ధసన్నాహాలను సాగించింది. సోవియటు రష్యా పెట్టుబడిదారీ ప్రభుత్వాల గుండెల్లో గాలమైంది. నాజీ జర్మనీ సోవియటు రష్యాను వ్యతిరేకంగా సైనికసన్నాహాలు చేస్తుందిగదా యని సామ్రాజ్యవాద ప్రభుత్వాలు చంకలు కొట్టాయి. ఆస్ట్రియా, మెమెల్, జకోస్లోవేకియాలను అప్పజెప్పి, హిట్లరు దాహము తీర్చి నాజీజర్మనీ దృష్టిని సోవియటురష్యావైపుకు మరల్చాలని బ్రిటిషు మాజీ ప్రధాని చాంబర్లెను యత్నించాడు. బ్రిటను అమెరికాలు విమానపరిశ్రమలోని కీలకాలను జర్మనీకి బోధించాయి. నాజీజర్మనీ తమమాటలు వినదని గుర్తించిన తరువాత సోవియటు రష్యాతో బ్రిటను సంప్రదింపులు ప్రారంభించింది. తాము సహాయము చేస్తామని జర్మనీతో యుద్ధం సాగించమని రష్యాను కోరాడు బ్రిటిషు ప్రధాని. సామ్రాజ్యవాదుల మకాంలో విరోధైన జర్మనీ, వర్గవిరోధైన రష్యా ఒకేసారి నాశనమౌతాయని కాబోలు! సోవియటు యితరులకోసం తన చెయ్యి కాల్చుకోటానికి నిరాకరించింది. ఈ రాజకీయ తంత్రి

మంతా సైనిక బలాల మీద యుద్ధం చేయగల శక్తి (war-potential) మీద ఆధారపడి నడిచింది.

బ్రిటిష్ మాజీప్రధానియొక్క యీ దిగజారుడు విధానం (Appeasement policy) రెండవ సామ్రాజ్య వాద యుద్ధాన్ని తెచ్చిపెట్టింది. కాని శ్రమజీవుల కాళ్ళాజ్యోతియైన సోవియటురష్యా ప్రజలపాలిటి బ్రహ్మరాక్షసియైన నాజీ జర్మనీకి పక్కలో బల్లెమైంది. 2 వ సామ్రాజ్యవాద యుద్ధంవల్ల నాజీ జర్మనీ బలహీన పడుతూంటే, సోవియటురష్యా ప్రశాంతంగా బలాన్ని చేకూర్చుకుంటుంది. యుద్ధజ్వాలలు జర్మనీప్రజలలో అసంతృప్తిని రేకెత్తింప ప్రారంభించాయి. దీనిని కనిపెట్టిన నాజీజర్మనే, ప్రజలపాలిటి కల్పవృక్షమైన సోవియటు రష్యాతో వర్గయుద్ధాన్ని ప్రారంభించింది.

—: ప్రథమ, ద్వితీయ సామ్రాజ్యవాద యుద్ధం :—

1914సం॥ 1939 సం॥ల నాటి సైన్యబలాలకు ఎక్కడా పోలికలేదు. 1914 సం॥రంలో నూరు (100) జర్మనుదళాలకున్నన్ని మరతుపాకులు 1939 లో అయిదు (5) దళాలకే వున్నాయి. అప్పుడు విమానాలు, టాంకులు లేవు. అప్పుడుకోటలను పట్టుకోవటం, యిరువాగుల సైన్యం ఒకచోట కందకాలను (Trenches) త్రవ్వుకొని పోట్లాడటం జరిగేది. ఇప్పుడంతా టైంటేబుల్ ప్రకారం యుద్ధం సాగుతుంది. మెరుపులాంటిదాడి దీని నెదుర్కొనటానికి క్రమాభివృద్ధి ప్రయత్నం. 1918 సం॥రములో టాంకులు, విమానాలు వెలిశాయి. కాని ఆ

టాంకులు 3-4 మైళ్ళవేగంతో 18-20 మైళ్ళవైశాల్యంలో పని చేశాయి. కాని యీనాటిటాంకులు 30-35 మైళ్ళవేగంతో 180 మైళ్ళ వైశాల్యంలో పనిచేస్తున్నాయి. ఇవి సముద్రాలను యీదగలవు. గుట్టలుపైన నడుస్తాయి. 1918 లో విమానం 75 - 100 మైళ్ళవేగంతో 150 - 180 మైళ్ళవైశాల్యంలో పనిచేసింది. ఈనాటి విమానం 250 -300 మైళ్ళవేగంతో 700-2000 మైళ్ళ వైశాల్యంలో పనిచేస్తుంది. 1918 లో 37 జర్మను విమానాలు ప్యారిసుపై దాడిజరిపి 15 టన్నులు బాంబులువేసి 869 మందిని గాయపరిచాయి. బ్రిటనుమీద 111 సార్లు దాడిచేసి 4800 మందిని గాయపరచాయి. ఇప్పుడు పదులలో విమానదాడి జరుగదు. అంతా వందల్లోనే! 1918 లో 415 టాంకులు వున్నాయి. ఇప్పుడు ఒక డివిజనుకు 500 టాంకులు పెద్ద యూరోపియన్ సైన్యాలకు 25 వేల విమానాలు, 30 వేల టాంకులు, 50 వేల తుపాకులు, 25 లక్షల మరతుపాకులున్నాయి. ఇప్పటి సైన్యాలకు చలనశక్తి హెచ్చు. మోటారు, యంత్రబలం అధికం. ఇప్పటికాల్బలం విమానాలపై ఎగిరిపోతూంది. అశ్వదళం మోటారులమీద నడుస్తుంది. ఇప్పటి వ్యూహాలలో టాంకులకు, విమానాలకు ప్రాముఖ్యత హెచ్చు. విమానశాస్త్రనిపుణుడు "జర్మనీ విమానదళాధికారి" వాన్‌బులో యిలాఅన్నాడు, పొరుగుదేశంనుండి దాడిచేయటానికి వీలుకాని ప్రదేశాలు ఏ దేశంలోను లేవు! ఇప్పుడు యుద్ధానికిదిగే ముందురోజే దాడిజరిపేదేశము. సర్వసన్నిద్ధమై

అకస్మాత్తుగా శత్రురాజ్యంమీద విరుచుకు పడుతుంది. జనరల్ డెబినీ యిలాఅన్నాడు! "భవిష్యత్తులో యుద్ధ వ్యూహాలు, అంత్యజయాలు, సర్వ ఆయుధసమ్మేళనం మీద ఆధారపడి వుంటాయి" యిప్పటి యుద్ధాలు అతిత్వరితముగా ముగించబడుతాయి. 1919 కంటె 1939 లో వివిధప్రభుత్వాల సైనిక బలాలు విపరీతంగా అభివృద్ధిపొందాయి. దానినిగురించి మనం ముందుచూడాలి.

నానాదేశాల మిలిటరీ బలాలు

యుద్ధ శక్తి (War Potential)

సైనిక సమీకరణకు పనికివచ్చే ప్రజాబలం, ఆర్థిక అవకాశాలు, వీటిరెంటిని సైన్యాలకు వుపకరించేవిధంగా తయారు చేసుకొనగల్గుట - యీ మూటిమీద దేశంయొక్క యుద్ధం చేయగలశక్తి ఆధారపడివుంది. పారిశ్రామిక శక్తితో కూడుకొనియున్న ఆర్థికబలం, యుద్ధశక్తికి మూలాధారం. రెండుదేశాలకు సమాన పారిశ్రామిక బలమున్నప్పుడు యుద్ధాని కుపకరించే జనసంఖ్య, ముడిపదార్థాలు ఎక్కువున్న దేశానికి యుద్ధశక్తి అధికంగా వుంటుంద. ఈదేశం దీర్ఘకాలయుద్ధానికి తట్టుకో కలుగుతుంది. అన్నిపదార్థాలను సమకూర్చుకొని నైతికబలాన్ని సంపాదించి, యుద్ధానికి సర్వసన్నద్ధం కావటం యుద్ధశక్తిలో ప్రధానాంశం. ఆర్థికవిధానాన్ని, జనసంఖ్యాబలాన్ని, సైనికపద్ధతులమీద పెట్టటం యుద్ధప్రారంభానికిముందే జరగాలి, యుద్ధసమయంలోకాదు. ప్రస్తుత యుద్ధవిధానంలో సైన్యానికి పనికివచ్చే జనసంఖ్య, ముడిపదార్థాలు - వీటికి అధిక ప్రాముఖ్యత వుంటుంది. మోటారు, యంత్రాలతోకూడిన సైన్యానికి జనసంఖ్యాబలం హెచ్చుగాగావాలి. శాంతిసమయములో సైనికపద్ధతుల కనుగుణ్యంగా దేశాన్ని తయారుచేయుడం, ఆర్థికవిధానాన్ని రెండువిధాలుగా మార్చుతుంతు. (1) వీలైనంత పెద్ద యుద్ధపరిశ్రమలను సృష్టించాలి. (2) పరిశ్రమలన్నిటిని, ఆర్థిక

విధానాన్ని యుద్ధాని కనుగుణ్యంగా సమీకరణ చేయాలి అంటే శాంతిసమయములోగూడ, యుద్ధయుత్పత్తికి, యుద్ధఅవసరాలకు అనుగుణ్యంగా ఆర్థికవిధానాన్ని పెట్టుకోవాలి. ఇది అప్పుడే అనేకదేశాలలో జరిగింది. ఇక జనబలం విషయములో సైన్యోపయోగానికి (Militarisation) అనుగుణ్యంగా పెట్టుకోవాలంటే, వీలైనంతమందికి శిక్షణయిచ్చి మిలిటరీ రిజర్వు (సైనిక నిల్వదళాలు) దళాలను తయారుచేయుటమే. ఆర్థికశక్తి యుద్ధశక్తి ఒకటికాదు. సైన్యబలాలన్ని అభివృద్ధి చేసుకునే అవకాశాలనేకాక ఉన్నయుద్ధ సంసిద్ధతను బట్టే యుద్ధశక్తిని నిర్ణయించాలి. ఉదాహరణ.—అమెరికా పారిశ్రామికశక్తి జర్మనీ, రష్యాలకు రెట్టింపువున్నది. కాని నేలమీద తనకుయుద్ధ సంసిద్ధతలేదనే చెప్పాలి. యుద్ధపరిశ్రమలు చాల బలహీనంగా వుంటున్నాయి. యుద్ధసమీకరణకు అన్నిపరిశ్రమలు తయారుగ లేవు. శిక్షణనుపొందిన నిల్వదళాలు చాలాకొద్ది. కాబట్టి రష్యా, జర్మనీ యుద్ధశక్తి, అమెరికా సంయుక్త రాష్ట్రాలకంటె చాలాఎక్కువ. మరియొక వుదాహరణ: బ్రిటను ఫ్రాన్సులకుకలసి జగ్మనీకంటె పరిశ్రమలలో శక్తిఅధికమే. యుద్ధసంసిద్ధత యుద్ధపరిశ్రమలు అన్ని పరిశ్రమలను యుద్ధానికనుగుణ్యంగా పెట్టుకొనేశక్తి జర్మనీకి అధికంగా యుండటంవల్ల, ఆయుధాల పోటీలో జర్మనీ ముందంజవేస్తుంది.

దీని సారాంశ మిది— [1] ముడిపదార్థాలు - ఆహార పదార్థాలు [2] యుద్ధపరిశ్రమలు [3] తదితర పరిశ్రమలను

అవసరమైనప్పుడు యుద్ధపద్ధతుల మీద పెట్టుకోగలగటం [4] సైన్యాని కుపయోగపడే జనసంఖ్యాబలము [5] యుద్ధ సంసిద్ధత, నైతికబలాన్ని సేకరించుట [6] దేశసహజనైసర్గిక పరిస్థితుల అనుగుణ్యత—వీటిమీద ఒకదేశముయొక్క యుద్ధం చేయగల శక్తి ఆధారపడి ఉంటుంది.

ప్రపంచంలో అన్ని ప్రభుత్వాలు పోటీలుపడి సైన్య సన్నాహాలను చేస్తున్నాయి. సోవియటురష్యా - నాజీజర్మనీలు యుద్ధశక్తి విషయంలో ప్రధానస్థాన మాక్రమించుకుంటున్నాయి. బ్రిటను - అమెరికా (సంయుక్త రాష్ట్రాలు) ఫ్రాన్సుదేశాలు ద్వితీయ స్థానాన్ని; జపాను - ఇటలీదేశాలు తృతీయ స్థానాన్ని ఆక్రమిస్తాయి. రష్యా-జర్మనీలకు నైసర్గిక బలముంది. యూరపులోకల్లా యీ దేశాలకు జనసంఖ్యా బలమూ పారిశ్రామిక బలము ఎక్కువగా ఉంది. అన్ని దేశాలకంటె ముందు ఆయుధ నిర్మాణ కార్యక్రమాలను ప్రవేశపెట్టి యుద్ధ సన్నాహాలు ప్రారంభించడంవల్ల యీ దేశాలకు యుద్ధ పరిజ్ఞానం మెండు. శాంతి సమయంలోనే ఆర్థిక విధానాలను యుద్ధ పద్ధతులమీద పెట్టి సైనిక సమీకరణాలను సాగించటంవల్ల ఇవి ప్రధాన స్థానాన్ని ఆక్రమించాయి. ఈ రెండు దేశాల విషయం ఆలోచించవలసివస్తే, ముడిపదార్థాలు, ప్రజాబలం అధికంగా గల రష్యాదే పై చేయి అని చెప్పాలి. అమెరికా బ్రిటనులకు ఆర్థిక సంపత్తి, రష్యా జర్మనీల కంటె అధికం. బ్రిటనుకు వలసదేశాలలో జనసంఖ్య అధికంగానే యున్నది.

అమెరికాకు అన్ని దేశాలకంటె పారిశ్రామిక బల మధికం. కాని ఏమి ప్రయోజనం? ఈ శక్తి నంతా సైనికబలంగా మార్చుకోటానికి శాంతి సమయాలలో ప్రయత్నించలేదు. జపాను-ఇటలీ దేశాలకు ఆర్థికబలం, ప్రజాబలం చాలా తక్కువ. కాని వున్న శక్తినంతా కేంద్రీకరించి యుద్ధశక్తిగా మార్చుకొన్నాయి. మధ్య ధరాసముద్రం, పసిఫిక్ మహాసముద్రాలలో బ్రిటిషు అమెరికా దేశాలకు పోటీగా నిలిబడ్డాయి.

ఈ పై అంశము లన్నిటిని దృష్టిలో నుంచుకొని వివిధ ప్రభుత్వాల సైనికబలాలను యుద్ధశక్తులను వ్రాస్తాము.

యుద్ధశక్తి, సైనిక వ్యూహాల (war strategy)మీదనే దేశముయొక్క జయాపజయములు ఆధారపడి ఉంటాయి.

నానాదేశాల మిలిటరీ బలాలు

సోవియట్ రష్యా

సోవియటురష్యా సైనికబలాన్ని శంకించటానికి మూడు కారణా లున్నాయి.

[1] అభివృద్ధినిరోధక శక్తులు సోషలిస్టు వరిపాలనపై కలిగించిన, కలిగిస్తూవున్న ద్వేషము. [2] సోవియటు సైన్యాన్ని గురించిన వివరాలు చాలామంది సైనికశాస్త్రజ్ఞులకు తెలియక పోవటం. [3] మితవాదతత్వం. ఇందువల్ల నాజీ జర్మనీ బలాన్ని తక్కువ అంచనా వేసినట్లే, పూర్వం రష్యా సైనిక బలాన్ని తప్పు డంచనాలు వేశారు. కాని యిప్పుడు ఆ అభి ప్రాయాలన్ని మారిపోయాయి.

మార్షల్ పెటైన్, వేగాండు, డిబెనీలు వ్రాయసగాండ్రుగా యున్న ఫ్రెంచి మిలిటరీ పత్రిక సోవియటు సైనిక బలాన్ని గురించి యిట్లు వ్రాసింది. 'యూరపు రాజ్యాల సంబంధాలలో సోవియటు రష్యా సైనిక బలం చాల ప్రాముఖ్యమైన అంశమయింది.' 1924—28 సంవత్సరాల మధ్య సోవియట్ రష్యా అరుణ సైన్యానికి నవీన నిర్మాణ రూపమిచ్చింది. సైనికశిక్షణ కేంద్రాలను స్థాపించింది. తనప్రతిష్టకు భంగ మనుకోకుండా మొదటి సామ్రాజ్యవాద యుద్ధంలో అనుభవం సంపాదించిన శాస్త్రవేత్తలనుండి అరుణ సైన్యానికి పాఠాలు నేర్పింది. 1930 ప్రాంతంలో సోవియటు రష్యా పారిశ్రామికాభి వృద్ధిని సాగించటం, సైనిక శాస్త్ర పరిజ్ఞానాన్ని హెచ్చుచేయటం ప్రారంభించింది. 1933 ప్రారంభానికే అరుణ సైన్యానికి పరికరాలన్ని వున్నాయి. ఫిరంగి దళము సంస్కరింపబడింది. బరువు ఫిరంగి దళం నిర్మింపబడ్డది. టాంకు, విమాన వ్యతిరేక శతఘ్నులను తయారుచేయుటం ప్రారంభమైంది. పంచవర్ష ప్రణాళికలతో సైన్యమంతా మోటారులతోను, యంత్రాలతోను నింపివేసింది. 1933 నుండి అయుధాల యుత్పత్తిని అధికంచేసింది. రష్యా సైనిక వ్యయాభివృద్ధిని చూస్తే యిది స్పష్టమవుతుంది.

1933	సం॥ లో	150	మిలియన్ల రూబుల్సు
1934	,,	500	,,
1935	,,	800	,,
1936	,,	1480	,,
1937	,,	2240	,,
1938	,,	3400	,,

ఖర్చు పెట్టింది. ప్రత్యక్ష, పరోక్షవ్యయాలు కొన్ని రష్యాబడ్జెటులో వుదహరింపబడవు. 1935 సం॥ నాటికి అరుణ సైన్యానికి మోటారుబలం కోటిహార్సు పవర్సు (H. P.)దాకా వుంటుందని అంచనా వేయబడ్డది. 1935 సం॥ వరకు కొంత కాలము పనిచేసే సరిహద్దుదళము అరుణసైన్యంలో 100 కి 74 వంతులు యున్నది. ఎప్పుడుయుండే సైన్యము 100 కి 25 వంతులే. కాని 1935 లో ఎప్పుడుయుండే సైన్యము 100 కి

77 వంతులు యుండేటట్టు మార్పు తేబడ్డది. 1935 - 38 మధ్య నవీనఆయుధాలు రెట్టింపు చేయబడ్డాయి. ప్లైంటేబిల్ ప్రికారం దాడిజరిపేవిధానంతో నాజీ జర్మనీసైన్యాన్ని తయారు చేసింది. ఈ దాడినెదుర్కొని ప్రతిదాడి జరిపేవిధానంతో సైనికబలాన్ని సోవియటురష్యా అభివృద్ధిచేసింది. 1938 వ సం॥ నాటికి అరుణసైన్యం యూరపులో అన్ని విషయాల్లోను ప్రధానస్థానం వహించింది.

ముడిపదార్థాలు :—సోవియటు రష్యాకు ఆహారపదార్థాలు, ఖనిజాలు, తదితర పదార్థాలు సమృద్ధిగా వున్నాయి. పశుసంపద జర్మనీకంటె మూడున్నర రెట్లున్నది. యుద్ధపరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాల్లో రష్యా నూటికి ఎన్నివంతులు వుత్పత్తి చేయగలదో యీ క్రిందిపట్టిక తెల్పుతుంది.

పదార్థము	కావలసినది	వున్నది.
నూనె	100	100
ఇనుము	,,	100
రాగి	,,	లేదు
మాంగనీసు	,,	100
బాక్సైటు	,,	,,
తుత్తునాగము	,,	,,
క్రోమియం	,,	100
రబ్బరు	,,	56
ప్రత్తి	,,	100

ముడిపదార్థాలలో యూరపులో కల్ల రష్యాదే పై చెయ్యి. ఎట్టి పరిస్థితులలోను సోవియటు రష్యాకు ముడిపదార్థాలకొరత వుండదు. స్వయంపోషకత్వ ముంది.

పరిశ్రమలు :—1939 సం॥ లోని వుత్పత్తినిబట్టి రష్యా యూరపులో ప్రధానస్థాన మాక్రమించుతుంది. జారురష్యాకంటె సోవియటురష్యాలో అయిదురెట్లు పారిశ్రామికవుత్పత్తి 15 రెట్లు యింజనీరింగు వుత్పత్తి వృద్ధి అయింది. కేంద్రీకృతమైన రష్యా ఆర్థికవిధానము కొద్దికాలములో యుద్ధానికి సన్నిద్ధంకావటానికి అవకాశ మిస్తూవుంది. ఒక జర్మనుశాస్త్రజ్ఞుడు యిట్లు వ్రాశాడు. “ప్రపంచములోని అన్నిదేశాలకంటె రష్యాలో ఆర్థికవిధానాన్ని శాంతిపరిస్థితులనుండి యుద్ధపరిస్థితులలో పెట్టుకోవటం చాలా సులభము” విశాల రాజ్యం కాబట్టి విరోధులు సోవియట్ పరిశ్రమలను, ఆర్థికవిధానాన్ని చెదరగొట్టలేరు. పరిశ్రమలలో రష్యా, యూరపులో ప్రధానస్థానాన్ని, ప్రపంచంలో రెండోస్థానాన్ని వహించింది.

యుద్ధపరిశ్రమలు :— రష్యాలోని పెద్దవిమాన కర్మాగారము సం॥నకు 5000 విమానాలను వుత్పత్తిచేయగలదు. రష్యా మోటారుబండ్ల యుత్పత్తిని చాలాఅభివృద్ధిచేసింది. ఒక్కొక్క సైనికునికి సరాసరి 12 హార్సు పవరుల (H.P.) చలనశక్తిని సరఫరాచేస్తూవుంది. కార్లు, లారీలు, మోటారు సయికిళ్ళును అధికంగా వుత్పత్తిచేసి అరుణసైన్యాని కందించింది. మోటారు టాంకు యుద్ధంలో నిపుణుడైన జర్మనీ టాంకుదళ కమాండరు

జనరల్ గుడారియన్ అరుణ సైన్యాన్ని గూర్చి యిట్లు వ్రాశాడు.

"10 వేల టాంకులు, 10 లక్షల ట్రాక్టర్లు, 1 లక్ష మోటారు బండ్లు అరుణ సైన్యాని కున్నాయి. ఇవి అరుణ సైన్యాన్ని యూరపు సైన్యాలలోకల్ల శిరోభూషణంగా చేస్తున్నాయి. బ్రిటను ఫ్రాంసు దేశాలు ఎప్పుడో వెనుక బడ్డాయి." ఒక్కొక్క సైనిక దళానికి, 2000-2500ల వరకు అన్ని రకాలకు చెందిన మోటారు బండ్లు ఉన్నాయి. రష్యా ట్రాక్టర్లు కొద్ది మార్పులతో టాంకులుగాను, రాకపోకలు సౌకర్యాలు కలిగించే సాధనాలుగాను వుపయోగపడతాయి. 1938 సం॥నాటికి 4 లక్షల 50 వేల ట్రాక్టర్లు ఉన్నాయి. పరిశ్రమలను యింకా అభివృద్ధిచేయటానికి అవకాశా లున్నాయి.

విమానాలు, టాంకులు, ప్రస్తుత యుద్ధవ్యూహాలలో ప్రధానస్థానం వహిస్తాయి. సోవియట్ రష్యా విమానదళాభివృద్ధిని గురించి, జర్మనీ విమానదళసేనాని కల్నల్ వాన్‌బుల్ ఇట్లన్నాడు. "సోవియటురష్యా కొద్దికాలంలో అరుణవిమానదళాన్ని ప్రపంచంలోకల్ల గొప్పదాన్నిగ చేసింది." విమానపరిశ్రమలలో $2\frac{1}{2}$ లక్షల కార్మికులు పనిచేస్తున్నారు. 1936 లో 9000 మిమనులు తయారైనాయి. వాన్‌బుల్ అంచనా ప్రకారమే 1937 సం॥ లో రష్యాకు ప్రథమశ్రేణికిచెందిన విమానాలు 10 వేలున్నాయి. తదితరులు 12, 15 వేలవరకు వుంటాయని అంచనావేశారు. విమానాల్లో పనిచేస్తూయున్న ఒక్కొక

పైలటుకు (విమానసారథి] అయిదుగురు నిల్వలో నున్నారు. స్పెయినుయుద్ధంలో జర్మనీ, ఇటలీ, రష్యా విమానాలు పనిచేశాయి. రష్యా విమానాలు మిన్నయని అందరు మెచ్చుకున్నారు. సోవియటు విమానదళ మొకసారి 1200 టన్నుల మందుగుండుసామానులను మోయగలవని, ఇంతబరువు యే దేశపువిమానాలు మోయలేవని, కాబట్టి రష్యావిమానాలు, ఇతరదేశ విమానాలకంటె నాలుగురెట్లు ఎక్కువదెబ్బను గొట్టగలవని అంతర్జాతీయప్రముఖులు అంగీకరించారు. జర్మనీఅంచనాలనుబట్టే రష్యాకు డెబ్బైవేలమందిగల పారచ్యూట్ సైనికదళంవుంది, పారచ్యూట్ పరిశ్రమ పెంపొందింది. 1935 లో వాన్‌బుల్ యిట్లన్నాడు. "కొద్దిసంవత్సరాలలో రష్యా విమానబలం పదివేలుదాకా అయింది. ఏ సైన్యంగాని, ఏ సైనిక సమ్మేళనంగాని దానితో తులతూగలేవు." నైమానిక ప్రమాదాలు రష్యాలో, జర్మనీ, జపాను, ఇటలీలకంటె చాలాతక్కువ. విమానాలు ఆర్కిటిక్కు సర్కిలులోగూడా పనిచేయగలవు. రష్యా, యితర దేశాలలోని మెరుగైన విమాన యంత్రాలను తెచ్చి పరీక్షించి, తన విమాన పరిశ్రమను సరిదిద్దింది.

జనరల్ గుడెరియన్ రష్యా టాంకు బలాన్ని గురించి జర్మనీ యుద్ధ మంత్రివర్గ పత్రికలో యిట్లువ్రాశాడు. 'రష్యాకు శ్రేష్టమైన టాంకులు, మోటారులు విరివిగా వున్నాయి. అరుణ సైన్యానికి వాటిని వుపయోగించటంలో చక్కని తరిఫీదు యిచ్చారు. రష్యాకు తేలికయైనట్టి, బరువైనట్టి అన్ని

రకాల టాంకు లున్నాయి. అన్ని పరిస్థితులలోను టాంకులను, యితర ఆయుధాల సహకారంతో నుపయోగించుతారు. రష్యా విమానాలు 4000 మైళ్లు, టాంకులు 700 మైళ్ళు ఒక్కసారి ఆగకుండా ప్రయాణం చేయగలవు.

రసాయన పరిశ్రమలలో గూడ సోవియటు రష్యా చాలా అభివృద్ధి పొందింది. జర్మనీ యుద్ధ పద్ధతులలో నిపుణుడైన హన్స్లియన్ 1933 సం॥లో యిలా చెప్పాడు. 'యుద్ధానికి సంబంధించిన రసాయనిక శాస్త్రాన్ని క్రమంగా అభివృద్ధిచేసి సోవియటు రష్యా సైనిక నిర్మాణంలోకి జయప్రదంగా ప్రవేశపెట్టగలిగింది.' మారణ ఆయుధాల యుత్పత్తిలో నవీన యుద్ధసాధనాల యుత్పత్తిలో సోవియటు రష్యాది అగ్ర తాంబూలం.

జనసంఖ్యా బలం— (Man power Reserves)

అరుణ సైన్యాన్ని, మూడు భాగాలక్రింద విభజింపవచ్చు, (1) ప్రథమ శ్రేణికిచెందిన రిజర్వుదళాలలో 23 లక్షలమంది ఆరితేరిన యోధులున్నారు. వీరు 1932-36 మధ్యస్టాండింగుఅర్మీలో పనిచేశారు. వీరుగాక, వైమానికులు, టాంకుడ్రయివర్లు, మోటారు డ్రయివరులు, పది లక్షలమంది దాకా యున్నారు. వీరంతా సుశిక్షితులైనవారు. (2) ద్వితీయ శ్రేణిలో 36 లక్షలమంది ఉన్నారు. వీరు 1932 - 36 ల మధ్య సరిహద్దుదళాలలోను, 1924 - 31 మధ్య స్టాండింగు

ఆర్మీలోను పనిచేశారు. (3) యీ తరగతికిచెందినవారు 64 లక్షలమంది యున్నారు. అరుణసైన్యంలో, శాస్త్రపరిజ్ఞాన విషయాలలో తర్ఫీతుపొందినవారు గాక, 1 కోటి 30 లక్షలమంది సైనికులున్నారు- ప్రథమశ్రేణికి చెందిన సైనికులు ప్రపంచంలోకల్ల మేటయినవారు. జర్మనుసయిన్య యెకడమీ అధ్యక్షులు జనరల్ వాన్‌కొచ్చన్‌హాసన్ యీలా వ్రాశాడు. "రష్యా పెద్దలు తమ శక్తినంతా కేంద్రీకరించి. దృఢనిశ్చయంతో, బలవత్తరమైన సైన్యాన్ని సృష్టింప యత్నించారనటంలో ఏమాత్రము సందేహం లేదు.. ....వారు మామూలు కార్యాచరణలో గూడ, బుద్ధిసూక్ష్మత, ఆచరణయోగ్యమైన తెలివితేటలు చూపారనటం నిర్మివాదాంశము. మొత్తముమీద చాలా అభివృద్ధిని పొందారు."

1935 - 40 సంవత్సరాలమధ్య యీ క్రిందిపట్టిక ప్రకారం సోవియటురష్యా సైన్య సమీకరణ చేయగలదు.

సంవత్సరం	సైన్యసమీకరణకు పనికివచ్చు జనసంఖ్య
1935	18,50,000
36	21,70,000
37	13,40.000
38	14,60,000
39	11,60,000
40	16,70,000.

ఇప్పుడున్న సైన్యంలో, పూర్వసైనికభాగాలైనపదాతి అశ్వదళా లున్నాయి. నవీనమైన టాంకు, విమానదళము లున్నాయి. వీటిమధ్య ఫిరంగిదళాలు పనిచేస్తాయి. రష్యాపదాతి దళాలు గురిలోను (Aim), దూరప్రయాణాలు చేయటంలోను పేరెన్నికగాంచాయి. జనరల్ బెలిస్కత్, జనరల్ లూజా మొదలగు మిలిటరీ ప్రవీణులు, రష్యాపదాతిదళాన్ని వేనోళ్ళ పొగడారు. రష్యాసైనికులు శాస్త్రపరిజ్ఞానము, ధైర్యసాహసాలు, సహనశక్తికలవారు. పెద్ద బరువులతో ఎత్తుఎగరటంలోను, దూరప్రయాణాలలోను, మలకోవ్, గ్రోమోల్ మొదలగురష్యాసైనికులు పేరుగన్నారు. రష్యాసర్వసైన్యాధికారి వార్షలోవ్ యిలా అన్నాడు, "ఆర్కిటిక్కును జయించాలనే మన ప్రయత్నం పితృదేశరక్షణలో మనకు తర్ఫీతునిచ్చింది" సోవియటు రష్యాలో సైనికోద్యోగులకు కొదువలేదు. సంవత్సరానికి 4 వేలమంది సైనిక సంస్థలలో శిక్షణ పొందుతున్నారు. ఒక్కొక్కరికి 4 సం॥లు తరిఫీదు యివ్వబడుతుంది. రష్యా పదాతిదళంలో సైనికులందరు యువకులు. ఈ దళాలకు టాంకు దళాలతో బాగా సహకారం చేసేట్టుగా తర్ఫీతు యివ్వబడ్డది. జనరల్ వెవెల్ రష్యాసైనికోద్యోగులను యిలా ప్రశంసించాడు. 'రష్యా ఆఫీసర్లందరు యువకులు. అధికసంఖ్యాకులు 25, 40 సం॥ల మధ్యవారే. వీరికి విషయపరిజ్ఞానం శాస్త్రానుభవం హెచ్చుగా వుంది. రహదారి సౌకర్యాలు తక్కువన్న లోటును మోటారు విమానసరిశ్రమలు పూర్తిచేశాయి."

అరుణసైన్యంలో 100 పదాతి దళాలు, 34 అశ్వదళాలు, 20-25 టాంకు దళాలు, 100-130 ఫిరంగి (తేలిక, బరువైన) దళాలు వున్నట్లు పెట్టుబడిదారీ పత్రికలే అంగీకరిస్తున్నాయి. మూడవవంతు పదాతిదళమునకు మోటార్లు, మరఆయుధాలు సరఫరా చేయబడుతున్నాయి. రష్యా ప్రతి సంవత్సరం 15 లక్షల సైన్యాన్ని పెంచగలదు.

నైతికబలము - యుద్ధసంసిద్ధత

సోవియటు రష్యాలో పీడితవర్గంగాని, పీడించే వర్గంగాని లేదు. అంతా కష్టజీవులే. తమ కష్టఫలితాన్ని సుఖంగా అనుభవించుతున్నారు. జారు ప్రభుత్వంలో రష్యాదేశంలో కార్మిక కర్షకులు పడ్డబాధలు, పూంజీదారీ ప్రభుత్వాల క్రింద అనుభవిస్తూవున్న ప్రజల కష్టాలు రష్యా ప్రజలకు తెలుసు. రష్యాప్రజలు నేడు స్వేచ్ఛను, స్వాతంత్ర్యన్ని సంపూర్ణంగా అనుభవిస్తున్నారు. రష్యాలో ప్రతిజీవికూడ ఆత్మదేశరక్షణార్థమై చివరదాకా పోరాడుతుం దనటంలో సందేహంలేదు. అరుణసైన్యం సంపూర్ణంగా కార్మికవర్గంలోనుండే వచ్చింది. సైన్య మొక రాజకీయ పాఠశాలగాను, విద్యాసంస్థగాను భావింపబడుతోంది. సైన్యంలో దేశంయొక్క ఆర్థిక, రాజకీయ స్థితిచర్చింపబడుతుంది. అవసరమైన సలహాలన్నివిషయాల్లోను సైన్యమిస్తుంది. అరుణసైన్యంయొక్క రాజకీయచైతన్యాన్ని గురించి జర్మనీ మిలిటరీ నిపుణుడు యిలా వ్రాశాడు. "ఇతర

సైనికులు, ఎప్పుడూ పోటీచేయలేని శిక్షణ, విజ్ఞానం తనభాధ్యతను మనఃపూర్వకంగా నెరవేర్చటం, రష్యాలోని మామూలు సైనికునికి వున్నది" బోల్షివిక్కుపార్టీ సైన్యాన్ని పునఃసృష్టి చేసింది. మిలిటరీపార్టీ నిర్మాణము సైన్యం అంతటికి వ్యాపించి యుంది. సైన్యంలో సిద్ధాంతరీత్యా ఏకాభిప్రాయముంది. ప్రతి సైనికుడికి మిలిటరీపార్టీ రాజకీయ విజ్ఞానాన్ని యిచ్చి చక్కటి సాంఘికదృష్టి కలిగించుతోంది. జర్మను మిలిటరీ నిపుణుడు కలనల్ పియాటనిజ్కీ యిలా వ్రాశాడు. "సైన్యంలో సామాన్యమైన అసంతృప్తి బయటపడుతూవుండటం సహజమే, పార్టీ తెలివితేటలతో బహుచక్కగా నాయకులలోని మరియు ముందుగా సైనిక బాహుళ్యములోని అసంతృప్తిని గ్రహించి తొలగిస్తుంది".

కలనల్ నైడాజీల్ ఇలా ప్రకటించాడు. "సైన్యాన్ని పార్టీని ఏకంగా చేయటానికి ప్రయత్నాలు సాగాయి. అంటే సైన్యాన్ని, ముఖ్యంగా సైనికాధికారుల్ని సాంఘికంగా చైతన్యంబొందిన కార్మికులుగాను, రాచకీయంగా, కమ్యూనిష్టులుగాను, తయారు చేయటమన్నమాట. ఇంకా సైన్యమంతా రాజకీయసంస్థగా మార్చబడుతుంది. కమ్యూనిష్టుపార్టీ చేతిలో అరుణసైన్యముంది. అంటే సోవియటు రాజకీయాధికారులకు అరుణసైన్యము నమ్మదగిన ఆయుధమన్నమాట." ఇంకా: డూండ్స్కేవీర్ అనే జర్మను మిలిటరీ పత్రిక యిలా తెలియజేస్తుంది. "అరుణసైన్యంలో మొదటనుంచి, యుద్ధంలోగాని,

మామూలపుడుగాని తిరుగుబాటు స్వభావం కనిపించలేదు. ఎర్రసైనికునిమీద యుద్ధసమయములో ఆధారపడి వుండవచ్చుననే చెప్పవలసి వస్తుంది"

ఇదే కాకుండా ప్రపంచ కార్మిక కర్షకులు సోవియటు రష్యాకు చూపుతున్న నైతిక సహాయము అపారమని చెప్పాలి. 24 సం॥ల నుండి కష్టజీవులకు ఆదర్శప్రాయంగా ఉంది రష్యా. స్పెయిను, చైనాదేశాలలో స్వాతంత్ర్య యుద్ధాలకు సంపూర్ణ సహాయం చేసింది. ప్రపంచంలో ఏ మూల స్వాతంత్ర్య వుద్యమం ప్రారంభమైనా మీకు మాసంపూర్ణ సానుభూతి సహాయాలుంటాయని సోవియటు ప్రకటించింది. అట్టి ప్రభుత్వంపై ప్రేమ అనురాగా లుంటాయనటంలో సందేహంలేదు.

సోవియటు రష్యా చుట్టూ వర్గశత్రువులైన పెట్టుబడిదారీ దేశాలున్నాయి. రష్యా వేమరుపాటు లేకుండా అతి జాగరూకతతో తనకు కలుగనున్న హానిని గుర్తించి మొదటనుంచి సంసిద్ధమవుతూనే వుంది. అందుకే సైన్యసమీకరణ పద్ధతిని కేంద్రీకృతమైన ఆర్థిక విధానాన్ని మొదటనుండి అవలంబించింది. వైమానికుల పోటీలు ఏర్పాటు చేసి, క్లబ్బుల నేర్పరిచి, ప్రజలనందరిని గూడా సైనిక వాతావరణమున కలవరించింది. వ్యవసాయములో ట్రాక్టర్లను ప్రవేశపెట్టడంవల్ల ప్రతిరైతు మోటారు డ్రైవరుగా పనిచేస్తున్నాడు. ఇంకా కొద్ది శిక్షణతో వైమానికుడుగా గూడా పని చేయగలడు. రష్యా పత్రికలలో బహిరంగంగా సైనికశాస్త్రాన్ని చర్చించి

ప్రజలకు విజ్ఞానం యిస్తున్నారు. సోవియటు రష్యా సైనిక సంసిద్ధతలోను, నైతికబలంలోను మిన్న యని చెప్పాలి.

నైసర్గిక పరిస్థితుల అనుగుణ్యత

రష్యా విశాలమైన దేశము. పట్టణాలు చాలా తక్కువ యున్నాయి. అడవులు, నదులు, కొండలు దేశమంతా వున్నాయి. శత్రువులు యీ దేశాన్ని విమాన దాడులకు గురిచేసి నష్టం కలుగచేయటం అసాధ్యం. దీనిని కనిపెట్టి సోవియట్ ప్రభుత్వం పరిశ్రమల నన్నిటిని గ్రామాలలో వెదజల్లింది. యుద్ధపరిశ్రమలను విమానదాడుల కందని యూరల్ పర్వతప్రాంతంలో స్థాపించింది. ఇక తిండి పదార్థాలకు కొదువ లేదు. వుత్తరదక్షిణాలుగా 6 వేల మైళ్ళున్నా, తూర్పు పడమరలు 9 వేల మైళ్ళు వుంటుంది. దీని కనుగుణ్యాంగా తన వ్యూహాలను పన్నింది.

సోవియట్ రష్యా తన యుద్ధ శక్తిని ఆధారంచేసుకొని, స్వసంరక్షణకై వ్యూహాలను పన్నింది. శత్రువు దెబ్బకొట్టటానికి వస్తే ప్రతిదాడి చేయటానికి గూడా తయారైంది. సైన్యాల చలనశక్తి, సంఖ్యాబలము, వ్యూహాల్లో ప్రాధాన్యత వహిస్తాయి. రష్యన్ వ్యూహచాతుర్యం విప్లవకరమైన మార్పులను చెందింది. ప్రథమ సామ్రాజ్యవాద యుద్ధంలో రష్యా వోటమికి ముఖ్యంగా సంఖ్యాబలాన్ని విశాలమైన మైదానాలను గుర్తులో వుంచుకొని సైనిక వ్యూహాలను పన్నక పోవటం. అంతర్యుద్ధంలో అరుణ సైన్యానికి కలిగిన అనుభ

వాలు, నవీన శాస్త్ర పరిజ్ఞానము రష్యా వ్యూహావిధానాన్ని సంపూర్ణంగా మార్చాయి. భావి యుద్ధక్రమాన్ని ఆచరణయోగ్యమైన పద్ధతులలో వూహించింది రష్యా వ్యూహానైపుణ్యంమాత్రమే. విరోధిని సర్వనాశనం చెయ్యాలనే వుద్దేశంతో రష్యా వ్యూహపద్ధతి వుంటుంది. శత్రువుని అన్నివైపుల చుట్టుముట్టి నాశనం చేయటమే తమ వ్యూహాల వుద్దేశ్యమని ఫీల్డు సర్వీసు రెగ్యులేషన్‌లో విశదీకరింపబడ్డది. ఈ విధానమంతా నవీన ఆయుధాలమీదనే ఆధారపడివుంది. దాడి చేసే సైన్యానికి, విమాన, మోటారు, యంత్ర దళాల బలం అధికంగా వుంటె దాడి చేయబడే దేశము నిరాధారమై శరణు జొచ్చవలసిందే. సైన్యాల యిరుపార్శ్వాలను వెనుకభాగాన్ని కాపాడుకోటం కష్టం. అంత్య అపజయం నిశ్చయం. విరోధి సైన్యాలను వగులగొట్టుకొని పోవటం, చుట్టు ముట్టటం, ఎదిరించటం విమాన, టాంకు బలాలతో సాగుతూవుంటుంది. సైనిక పురోగమనానికి సైనిక వ్యూహాలలో ఎంత ప్రాముఖ్యత వుంటుందో, నిర్మాణయుతమైన తిరోగమనానికి అంత ప్రాముఖ్యత వుంటుంది. దేశాన్ని సంరక్షించుకోవటమంటే విజయవంతంగ శత్రువుమీద దెబ్బకొట్టటానికి సిద్ధంకావటమే. స్వసంరక్షణ నవీన యంత్రాలతో సాగించబడుతుంది. ఇది జయప్రదంగా సాగించాలంటే విరోధికున్న ఆయుధాలు, యంత్రాలు అన్ని వుండాలి. శత్రువు చుట్టముట్ట ప్రయత్నిస్తుంటె శత్రు సైన్యాన్ని విచ్ఛిన్నం చెయ్యాలి.

అరుణవ్యూహ పద్ధతి సైన్యంలోని వివిధభాగాలకు ప్రాముఖ్యత యిచ్చింది. విమానాలు, టాంకులు, ఫిరంగులు, అశ్వపదాతిదళాలు అన్నీ సహకారంతో పనిచేయాలి. విమానదళం, విరోధుల వెనుకభాగంలో చాలాదూరం వెళ్ళి, ఆయువుపట్టయిన ప్రదేశాలపై బాంబులను గురిపించటం, నేలమీద వున్న టాంకుదళాలతో సహకారంచేస్తూ శత్రుదళాలలోనికి చొచ్చుకుపోయి, రాకపోకల వసతులను ఛిన్నాభిన్నంచేసి, శత్రుబలాన్ని విడదీసి పదార్థాలు రాకుండా చేయటం జరుపుతుంది. ఫిరంగిదళము, టాంకులబలంతో శత్రుదళంలోకి చొచ్చుకపోయి, ఆహారపదార్థాల సరఫరాను, రాకపోకల సౌకర్యాలను నాశనం చేస్తాయి. ముందుకు సాగుతూవున్న దళాలకు సహాయం చేస్తూవుంటాయి. విరోధివర్గాలబలాలను పరివేష్టణ చేసేటాంకులు పదాతిదళాలకుంటాయి. విరోధుల ముఖ్యప్రదేశాలను మరతుపాకులతో నాశనం చేయటం, మరఫిరంగుల నెదుర్కోవటం, పదాతిదళాల కడ్డుగా నేర్పరచిన తీగెలను నాశనం చేయటం, యీ పనులు టాంకుచేస్తుంది. శత్రుకోటలను, వ్యూహాలను భేధించటములో ప్రధానస్థానం టాంకుదే. టాంకుతో సహకారం చేస్తూ పనిచేయటానికి పదాతిదళాలు బాగా తర్ఫీతుచేయబడ్డాయి. 1920 నాటి యుద్ధాలలో రష్యా తన వ్యూహరచనకు అవసరమైన పాఠాలు చాలా నేర్చుకున్నది 1920 సం॥ తూర్పు పడమటి రంగాలలోలాగా శత్రువును వెనుకకునెట్టే యుద్దేశంతో దాడి చేయకూడదని, శత్రుసైన్యానికి

వెనుకప్రక్కల చచ్చేదెబ్బలుకొట్టి అంత్యవిజయాన్ని సాధించటానికే దాడి చెయ్యాలని రష్యాబాగా గ్రహించింది. తొందరలో విజయం సాధించాలనే వుద్దేశ్యంతో జర్మనీవ్యూహంలాగా, రష్యావ్యూహము తనకున్న సైన్యాన్నంతా తీసుకొచ్చిపెట్టదు. ఇస్సరిసన్ యిలా అన్నాడు, "అడ్డుకొనే శక్తికి క్రమంగా అభివృద్ధిజెందే స్వభావంవుంది. శత్రువు తనలక్ష్యాన్ని చేరుకొనేలోగా సంపూర్ణాభివృద్ధిని పొందుతుంది.......... దాడిజరిపేసైన్యం అలవటంవల్లనే కాక, రక్షించుకోగల శక్తివల్లనే దాడి బలహీనపడుతుంది. శక్తినంతా వినియోగించడం, క్షోభలు బయలుదేరటం, చివరికే జరుగుతుంది. కార్యాచరణలోని బుద్ధిసూక్ష్మత, నాయకత్వముయొక్క గొప్పతనం సరియైన సమయాన్ని కనిపెట్టి, జయాన్ని పొందటానికి కావలసిన సైన్యాన్ని పరికరాలను ప్రవేశపెట్టటంలోనే వుంది" సడాకిన్ యిలా అన్నాడు. "ఆయువుపట్టులైన ప్రదేశాలలోకి తనసైన్యాలను వుపసంహరించుకోవటం వల్ల, వివిధశక్తులను కేంద్రీకరించటానికి అవకాశముంటుంది" యీసారి వచ్చెదెబ్బలో ఎదుర్కొనేశక్తులు నిల్వసైన్యాన్ని తెచ్చుకోకపోతే ప్రతిదాడి బలమౌతుంది" కాబట్టిదాడిసాగించటానికి, శత్రువుకంటెనిర్మాణయుతమైన సర్వసంసిద్ధత వుండాలి. ఫీల్డుసర్వీసు రెగ్యులేషన్లలో యిలావుంది, "అన్నిచోట్ల సమానబలం కలిగివుండటం సాధ్యంకాదు. జయాన్ని సాధించటానికి, ముఖ్యమైనచోట్ల సైన్యాన్ని యుద్ధపదార్థాలను సమకూర్చాలి. మిగతాచోట శత్రువుని నిల

బెట్టటానికి పోరాడుతుంటె చాలు" విమానబలంలో రష్యా మిన్న అయినప్పటకి జనరల్ హేట్ చెప్పిన 'విమానాలె జయాన్నిసాధిస్తవి' అనేమాటను సోవియట్ అధికారులు నమ్మరు. టాంకులబలం రష్యాకు అధికంగావున్నా, టాంకులే అంత్యవిజయాన్ని సాధిస్తవను, జనరల్ ఫుల్లర్ వాదననువినరు. రష్యా వ్యూహంలో అన్ని యంత్రాలకు, అన్ని ఆయుధాలకు సమాన భాగం వుంది. ఆ ఎర్రసైన్యవ్యూహం ఫ్యాక్టరీని విభజించినట్టు యుద్ధ యంత్రాన్ని విభజించి పనిని పంచుతుంది.

అశ్వదళాన్ని పునః సృష్టిచేసి రష్యా తన వ్యూహంలో వుపయోగించింది. అరుణ అశ్వదళమునకు మోటార్లు, నవీన ఆయుధాలు సరఫరా చేయబడ్డాయి. ఇది టాంకు దళాన్ని అనుగమిస్తూ, జయించిన భూభాగాన్ని ఆక్రమిస్తూ, వంటరిగా యున్న శత్రు ప్రదేశాలను కైవశము చేసుకొంటూ పని చేస్తుంది. ఫిరంగి దళాలు, టాంకు వ్యతిరేక శతఘ్నులు శత్రు దాడులను ఎదుర్కోటంలోను, తిరుగుదాడులను జరుపటంలోను పని చేస్తాయి. ఇది అంతా సోవియట్ తూర్పురంగంలో వున్న సైనికబలం. ఈరంగంలోయున్న బలవద్విరోధులకు తగినట్టుగా యిచట రష్యా తయారైంది. ఈ రంగానికి దూర ప్రాచ్య రంగానికి ఏమి సంబంధంలేకుండా విడగొట్టి, అచట అవసరమైన సైనిక సన్నాహాలు చేసింది.

దూర ప్రాచ్య రంగం

యూరల్ పర్వతాలకు తూర్పు భాగమునుండి, దూర ప్రాచ్య రంగానికి సంబంధించిన భాగమే. ఈ ప్రాంతంలో రష్యాకు చాలినన్ని ఆహారపదార్థాలు, ముడిపదార్థాలున్నాయి. ఇచటనే యుద్ధపరిశ్రమలు యితర వస్తువుల ఉత్పత్తికి కావలసిన పరిశ్రమలు స్థాపించబడ్డాయి. ఈ ప్రాంతానికి స్వయంపోషకత్వముంది. సహజ నైసర్గిక స్వరూపాన్ని బట్టి, పరమశత్రువైన జపాను యొక్క ఆయువుపట్లు రష్యా చేతుల్లో వున్నాయి. 1933-35ల మధ్య రష్యాకు దూర ప్రాచ్య రంగంలో 11 పదాతి దళాలు, 4 అశ్వదళాలు, టాంకు విమాన దళాలు వున్నాయి. రెండు లక్షల సైన్యముంది. ఇది చక్కని తరిఫీదు శిక్షణ పొందింది. ఇందులో సోవియట్ మంగోలియా సైన్యం లక్షమంది, సరిహద్దు రక్షణదళాలు 50 వేలమంది చేరలేదు. 1938 సం॥ నాటికి సైన్య సంఖ్య 5 లక్షల దాకా పెరిగింది. ఇందులో ట్రాన్సు బైకేల్, ఆసియా తుర్కిస్థాన్ మొదలగు రాష్ట్రాలలోని ప్రత్యేక సైన్యాలు చేరలేదు. మొత్తంమీద 50 డివిజన్ల సైన్యం, శాస్త్ర విజ్ఞానం, సుశిక్షణ కలిగివున్నది. దూర ప్రాచ్య రంగంలో యిది బలవత్తరమైన సైన్యమని చెప్పాలి. ఈ రంగంలో రష్యాకు 3300 టాంకులున్నాయి. ఇవి నాణ్యమైనవని జపాను పత్రికలు ఒప్పుకున్నాయి. ఇచట టాంకుల పరిశ్రమ అభివృద్ధి చేయబడుతూంది. ఈ రంగంలో రష్యాకు 3000 విమానా లున్నాయి.

వ్లాడివాస్టక్‌నుండి బైకేలు సరస్సువరకు సోవియట్ మంచూకో సరిహద్దున మాజినాటు లైనులాంటి కోటలు కట్టబడ్డాయి. ఈ ప్రాంతంలో రష్యా రాకపోకల సౌకర్యాలను అభివృద్ధి చేసింది. ట్రాన్సు సైబీరియా రైల్వే యూరల్ పర్వతాలను, వ్లాడివాస్టక్‌ను కలుపుతుంది. ఇంకా అనేకమైన చిన్న రైలు మార్గాలున్నాయి. ఇచ్చట వేయబడిన రైలు మార్గము పొడుగు 5 వేల మైళ్ళు. రష్యా దూరప్రాచ్య రంగంలో తన వ్యూహాలను, తన బలాన్ని, తన యీ యుద్ధశక్తి తన శత్రువైన జపాను యుద్ధశక్తిని ఆధారం చేసుకొని తన వ్యూహాల్ని రచించింది.

నాజీ జర్మనీ

జర్మనీలో జరిగిన సైనిక పునర్నిర్మాణము నవీన ఆయుధ ధారణ యూరపులో రాచకీయంగాను సైనికంగాను గొప్ప మార్పును ప్రవేశపెట్టాయి. ఈ రోజున యూరపు దేశాల సైనిక బలాలను తెలుసుకోటానికి జర్మనీ సైన్యంతో పోల్చి చూడవలసిందే. జర్మనీ సైనిక నిర్మాణము, విజ్ఞానం అంతా నవీనమైందే. పశ్చిమ ప్రభుత్వాలు, రష్యా బలాన్ని ఎలా తప్పుడు అంచనాలు వేశాయో, జర్మనీ బలాన్నిగూడా అంతే వూహించాయి. 1938 సం॥ ఫిబ్రివరి, మార్చి మాసాలకు జర్మనీ సైన్యం శక్తి సామర్థ్యాలను సంపాయించింది. నాజీ జర్మనీ, సోవియటు రష్యా సైన్యాలకు నిర్మాణంలోను, ఆయుధాలలోను చాలా పోలిక లున్నాయి. నాజీ జర్మనీ శాస్త్ర

వేత్తలు ప్రథమ సామ్రాజ్యవాద యుద్ధంనుండి అనేక పాఠాలు నేర్చుకున్నారు. జయాన్ని సాధించటానికి సంఖ్యాబలం, ఆర్థిక బలం, పరిశ్రమ బలం వీటి నన్నింటిని యుద్ధ పద్ధతులమీద ముందే పెట్టాలని, శత్రు సైన్యానికంటె అన్ని ఆయుధాలను సమకూర్చుకోటంలోను, యంత్ర బలంలోను మించాలని గ్రహించారు.

ముడి పదార్థాలు

శాంతికాలంలో జర్మనీకి చాలినన్ని ముడిపదార్థాలున్నాయనే చెప్పాలి. కాని యుద్ధ సమయంలో, అందులో యుద్ధ పరిశ్రమల కవసరమైన కొన్ని ముఖ్య పదార్థాలు జర్మనీకి లేవు. ఈ క్రింది పట్టిక జర్మనీకి కావలసిన పదార్థాలలో నూటికి ఎన్ని వంతు లున్నవి తెలియజేస్తుంది:

పదార్థము	కావలసినది	ఉన్నది
నూనె	100	30
ఇనుము	100	28
మాంగనీసు	100	0
రాగి	100	11
బాక్సైట్	100	7
తుత్తునాగం	100	48
క్రోమియం	100	0
రబ్బరు	100	25
దూది	100	0

జర్మనీ ముడిపదార్థాల సరఫరాకోసం ఇతరదేశాల మీద ఆధారపడివుండాలి. యుద్ధపరిశ్రమల కవసరమైన ముడి సరుకులలో, బొగ్గు, నైట్రోజన్ మాత్రమే సరిపోవునంత జర్మనీకున్నాయి. కొన్నిపదార్థాలసలులేవు. కొన్నిపదార్థాలు చాలనంత వున్నాయి.

యుద్ధపరిశ్రమలు

జర్మనీయుద్ధపరిశ్రమలు యూరపులో రెండవస్థానం ఆక్రమిస్తాయి. 1935 లోని లెక్కలప్రకారం విమాన పరిశ్రమలో జర్మనీ సంవత్సరమునకు 4 వేలవిమానములు తయారుచేస్తుంది. మొట్టమొదటిసారిగా 1936 లో పడమటిరాజ్యాలను విమాన పరిశ్రమలో మించింది. అమెరికా బ్రిటనుదేశ పరిశ్రమలసహాయంతో విమానపరిశ్రమలలోని లోపాలను దిద్దుకున్నది. క్రూడాయిలుతో నడిచే విమానాలను మొట్టమొదట జర్మనీ కనిపెట్టింది. 1932-36 ల మధ్య విమానసంఖ్యను, 1936 నుండి నాణ్యాన్ని అభివృద్ధి చేసింది. కొన్ని రకాలనే తనశక్తి నంతా ఉపయోగించి యుత్పత్తి చేయటం ప్రారంభించింది.

1932 పూర్వంకంటే 1938 లో మోటారు పరిశ్రమ 6 రెట్లు వృద్ధయింది. 135000 లారీలు, 40000 కార్లు, 60000 మోటారుసైకిళ్ళు, జర్మనీ సైన్యానికున్నాయి. టాంకుల యుత్పత్తిలోగూడ జర్మనీ యూరపులో ద్వితీయస్థాన మాక్రమిస్తూంది. ఆయుధ కర్మాగారాలు, ఇతరదేశాలతో పోటీపడి ఆయుధాలను వుత్పత్తిచేస్తున్నాయి. 120000 మంది విమాన

పరిశ్రమలలో పనిచేస్తున్నారు. జర్మనీ యుద్ధపరిశ్రమలను ప్రారంభించి బహు స్వల్పకాలమే అగుటవల్ల కొన్ని నిర్మాణానికి సంబంధించిన లోపాలున్నాయి.

పరిశ్రమలు

పరిశ్రమ లన్నీ కూడా అవసరమైనప్పుడు యుద్ధానికి వుపయోగించుకోటానికి వీలుగా వున్నాయి. ముడిపదార్థాలకొరత వుండటంవల్ల, కృత్రిమ రబ్బరువుత్పత్తిని సాగించింది. జకోస్లోవేకియాలోసంపాదించిన స్కోడావర్క్సు కొంతవరకు జర్మనీ కుపకరించాయి.

జనసంఖ్యా బలం

జర్మనీలో సైనిక సమీకరణ ప్రారంభించిన తరువాత సైన్యసంఖ్య 9, 10 లక్ష లుంటుంది. సైన్యంలో 2 సం॥లు పనిచెయ్యాలనే నియమం సైన్యసంఖ్యను పెంచటానికి, నిపుణత్వాన్ని అభివృద్ధి చేయడానికి ఉద్దేశింప బడ్డది. జర్మను సైన్యము, బ్రిటను, ఫ్రాంసు, పోలెండు, బెల్జియము దేశాల సైన్య బలమంత యుంటుంది. ఈ సైన్యం అనతి కాలంలో కార్యాచరణకు దిగగలదు. జర్మనీ సైన్యాన్ని మూడు భాగాలుగా విభజింప వచ్చు. ప్రథమ శ్రేణికి చెందిన సైన్యం షుమారు 100 డివిజన్లు వుంటుంది, ఈ సైన్యానికి, 1914 సం॥నాటి సైన్యానికి ఏమి పోలిక లేదు. కాల్బలానికి చలనశక్తి హెచ్చు. ఒక్కొక్క సైనిక దళానికి 457 మరతుపాకులు యివ్వబడుతున్నాయి, పూర్వం 270 మాత్రమే యివ్వ

బడేవి. ప్రతిదళానికి తదితర మారణ యంత్రాలు గూడా సరఫరా చేయబడున్నాయి. మిలిటరీ క్లబ్బులలోను తదితర సైనిక సంస్థలలోను తయారుచేయబడిన 100 డివిజన్ల సైన్యం ద్వితీయ శ్రేణికి చెందుతుంది. దీనికి నైపుణ్యం తక్కువ. మూడవ తరగతికి చెందిన 100 డివిజన్ల సైన్యం, యుద్ధసమయంలో సహాయక దళంగానే వుపయోగపడుతుంది. దీనికి సైనిక స్వభావం మాత్రమే ఉంది. యుద్ధసమయంలో సమీకరణ చేస్తే, యీ మూడు వందల డివిజన్ల సైన్యం జర్మనీకి ఏర్పడుతుంది. ఈ సైనికసంఖ్యను అభివృద్ధి చేయడానికి జర్మనీకిదుర్లభం. ఈ క్రింది పట్టిక 1935-40 ల మధ్య ప్రతి సంవత్సరం ఎంత సైన్యాన్ని సమీకరణ చేయగలిగేది తెలుపుతుంది.

సంవత్సరం	సమీకరణచేయగల సంఖ్య
1935	602000
36	465100
37	345000
38	310000
39	321000
40	473800

జర్మనీ స్వల్పకాలంనుండే విమానపరిశ్రమలో కృషిచేయుటవల్ల జర్మను విమానసారథులు అంతనైపుణ్యం గలవారు కారు. ఒక్కొక్క విమానసారధికి 3 సం॥ లు తర్ఫీతువుండాలి.

జర్మనీకి నిపుణులైన, సుశిక్షితులైన అధికారవర్గం చాలా తక్కువ ఉన్నది. 1936 సం॥ 18000, 1937 లో 27000 మాత్రమేవుంది. బెర్నియర్ ప్రకటించిన లెక్కలప్రకారమే జర్మనీకి యుద్ధరంగంలో పోట్లాడగల సైన్యం 4450000 ఉన్నది. తక్కిన సైన్యమంతా కూడా మిలిటరీ స్వభావముమాత్రమే కల్గియున్నది. మొత్తంమీద జర్మనీకి డ్రైవర్లు, పైలట్లు,సైన్యాధికారుల కొరతవుంది.

యుద్ధ సంసిద్ధత - నైతిక బలం

నాజీ జర్మనీ కాలనీలకోసం ప్రాకులాడుచున్నది. కాని వార్సైలీసు సంధివల్ల తనకు అన్యాయం జరిగిందని, తదితర సామ్రాజ్య ప్రభుత్వాలు తనకు ద్రోహంచేసాయనే ప్రచారాన్ని స్వదేశంలోను విదేశాలలోను సాగించింది. బోల్షివిక్ ప్రభుత్వం మతాలకు, పవిత్రమైన ప్రయివేటు అస్థులకు హానికలుగజేస్తూందని ప్రపంచ నాగరికతను నాశనంజేస్తుందని ప్రబోధం కావించింది. స్వదేశంలోమాత్రం రాజకీయ వేత్తలను, శాస్త్రవేత్తలను, మతాధికారులను జైళ్ళలో కుక్కుతుంది. 1932 కు ముందు సైన్యాన్ని సంస్కరించింది. నాజీ పార్టీకి సైన్యానికీ సంబంధంలేదు. నాజీలు సైన్యంలోచేరి సైన్యంలోని తిరుగుబాటుస్వభావాన్ని అణచివేయటం జరుపుతారు. సైన్యంమాత్రం చైతన్యంతో తన కర్తవ్యాన్ని నెరవేర్చాలి అనే పట్టుదలతో పనిచేయదు. నాజీలుపోస్తున్న మత్తుమందువల్ల ముందుకు సాగిపోతూవుంది. దేశంలోని కార్మిక

వర్గం పీడితవర్గం అసంతృప్తితో అణగారుతుంది. చైతన్యం పొందిన కార్మికులు రహస్యసంస్థలలోజేరి, సమయం వచ్చినపుడు ప్రభుత్వాన్ని కూలద్రోయాలి అనే వేచియున్నారు.

దురాక్రమణను సాగించాలనేవుద్దేశ్యంతోటి నాజీజర్మనీ వీలున్నంతవరకు సైనిక సన్నాహాలను జేసింది. మెరుపుయుద్ధ పద్ధతుల నుపయోగించి, పోలెండు, ఫ్రాన్సు, డెన్మార్కు నార్వే మొదలైన దేశాలను కొన్నిరోజులలోనే దురాక్రమణజేసింది. ఆదేశప్రజల స్వాతంత్ర్యం స్వేచ్ఛ మంటగలిసాయి. ఈ మానవసంఘువినాశాన్నిజూచి మధ్యతరగతి ప్రజలు జర్మనీఅజేయమైందని ప్రారంభించారు.

ప్రచారమనే ఆయుధానికి, జర్మనీప్రధానస్థాన మిస్తుంది. జర్మని మిలిటరీశాస్త్రజ్ఞులు ప్రచారాన్ని విషవాయువు మబ్బులతో పోల్చారు. జర్మనీ తన రేడియోలద్వారా దాడిచేశే దేశ ప్రజలకు తా నిదివరకు సంపాదించిన జయాల నెత్తిచూపి తన సైన్య మజేయమైంది కాబట్టి లొంగిపోవలసిందేనని ప్రచారంచేస్తుంది. తద్వారా దాడిచేస్తున్న దేశప్రజల హృదయాలలో అవినీతిని ప్రవేశపెట్ట యత్నిస్తుంది. ఉన్నవి, లేనివిచెప్పి తనకు కలిగిన్న జయాలను గోరింతలు కొండంతలు చేసి చెపుతుంది. దీనివల్ల మధ్యతరగతిప్రజలు జర్మనీ అవలంబిస్తూయున్న నాశనకరమైన విధానాన్నిమరచి "ఓ బాగా జయిస్తుంది" అనటం సహజం. ఇది నైతికబలం కాదు.

జర్మనీ యుద్ధసంసిద్ధతలో ముందంజవేసింది. ప్రభుత్వం యుద్ధం సాగించటానికి ఒక యంత్రంమాత్రమే అనే వుద్దేశాన్ని ప్రజలలో ప్రవేశపెట్టింది. తన ఆర్థిక, విదేశాంగ విధానాలను యుద్ధంకొరకే సాగించింది. నైతికబలం లేకపోయినా యుద్ధ సంసిద్ధత వుంది.

నైసర్గిక స్వరూపం

జర్మనీ వైశాల్యంలో చాల చిన్నది. విశాల మైదానాలు తక్కువ. పట్టణాలు చాల అధికంగా వున్నాయి. శత్రువిమానదాడులకు ఈ పట్టణాలు గురికావటం చాల సుళువు. కల్నల్ వాన్‌బుల్ యిలా అన్నాడు: "పడమరనుండి ఫ్రాన్సు, దక్షిణం, ఆగ్నేయంనుండి రష్యా విమానాలు వచ్చి బాంబులు వేయవచ్చు. జర్మనీలో విమానాలు రాజాలని ప్రదేశాలు లేవు." జర్మనీ విమాన నిపుణుడు గాండెర్ బర్గువార్ మైజీ యిలా చెప్పాడు: "జర్మనీలో విభజింపబడియున్న జనసంఖ్యనుబట్టి ఫ్రాన్సుకంటె మూడురెట్లు, రష్యాకంటె 60 రెట్లు విమానదళ దాడులకు గురికావటానికి అవకాశం వుంది"

తిండిపదార్థాలు చాల తక్కువ. కాని ముడిపదార్థాలను ఒకచోటికి చేర్చటం వైశాల్యంలో చిన్నదేశం కాబట్టి సులభం.

నాజీ యుద్ధ వ్యూహం

టోటాలిటేరియన్ యుద్ధ విధానంమీద, యుద్ధ శక్తి మీద నాజీ జర్మనీ యుద్ధ వ్యూహం ఆధారపడి వుంది.

యుద్ధాన్ని ఆదర్శంగా పెట్టుకొని ప్రభుత్వ యంత్రం సాధనంగా చేసుకొని పనిచేయటమే యీ టోటాలిటేరియన్ విధానం. జాతి జీవనానికి యుద్ధం ఆధారమని నాజీల ప్రచారం. సర్వ శక్తులను కేంద్రీకరించటం ఈ యుద్ధ విధానంలో ప్రధానాంశం. జయాన్ని సాధించాలంటే సైనిక యుద్ధమేకాదు, ఆర్థిక, నైతిక యుద్ధాలనుకూడ సాగించాలని నాజీ సిద్ధాంతం. ఆర్థిక విధానాన్ని యుద్ధానికి అనుగుణ్యంగా తయారుచేసుకొని శత్రు ఆర్థిక విధానంమీద విమానదాడులవల్ల దెబ్బకొట్టాలి. నైతిక యుద్ధంలో శత్రు సైన్యాలలో అవినీతిని ప్రవేశపెట్టటం, ఎదిరించాలి అనే నిశ్చయాన్ని క్రమంగా జారిపొయ్యేటట్లు చేయటం ప్రచారంద్వారా తన జయం అనివార్యమని ప్రజలలో నమ్మకం కలిగేటట్టు చేయటం నాజీలు జరుపుతారు. జనరల్ వాన్ మాబెల్ ప్రచారాన్నిగురించి యిలా చెప్పాడు: "ప్రచారం మరఫిరంగులు, రసాయన యంత్రాల వంటిదే. యుద్ధ ప్రారంభంనుండి ఈ యంత్రాన్ని ప్రయోగించాలి."

నాజీ యుద్ధ వ్యూహం టైంటేబులు ప్రకారం యుద్ధం సాగించ కోరుతుంది. దండెత్తే తేదీని ముందుగా నిర్ణయించుకొని సర్వసన్నద్ధమై సాగింపబడుతుంది. ఈ దాడి యుద్దేశ్యం యూరప్ మీద పెత్తనాన్ని సంపాదించటమే. నిర్ణయించుకున్న తేదీకి సైనిక సమీకరణను సాగించి సైనిక సంఖ్యాబలాన్ని ఆర్థిక బలాన్ని సమకూర్చుకొని, తెలియకుండా దాడిచేయ

నిశ్చయించిన దేశంమీద పడి అతి స్వల్పకాలంలో జయాన్ని సంపాయించటానికే యీ వ్యూహం వుద్దేశింపబడ్డది.

దీర్ఘకాలం యుద్ధం జరిగితే తిండి పదార్థాలు యుద్ధ పరికరాలు సరఫరా కాకపోవచ్చు. దాడి జరిపే దేశం విమానదాడులను జరిపి, సరఫరాలను నాశనం జేయవచ్చు. ఈ యుద్ధ పద్ధతి సర్వనాశనానికి దారితీస్తుంది. విజేతయైనదేశం పరాజిత దేశాన్ని సర్వనాశనం చేసి, భావిచారిత్రక రంగంనుండి తొలిగిస్తుంది. తాను కోరిన షరతుల నన్నిటిని పెడుతుంది.

నాజీ యుద్ధ విధానం పశుబలంతో కూడిన దాడులను జరిపి దేశాలనాక్రమించాలననే వుద్దేశింపబడ్డది. తిరుగుదాడులు తనమీద జరుగునేమో ననే విషయాన్ని జర్మను వ్యూహం సంపూర్ణంగా వదిలేసింది. స్వసంరక్షణకు యేవిధమైన సన్నాహంచేయలేదు.

సమానబలంగల దేశంపై దండెత్తి జయాన్ని సాధించటాన్ని, జర్మనీ సైనిక నిపుణులు మొదట నుండి శంకిస్తూనే యున్నారు. లెఫ్టినెంటు కల్నల్ జస్ట్రోవ్ యిలా వ్రాశాడు. "యుద్ధం చేస్తున్న యిరువాగుల సైన్యబలాలకు అంతర్వు హెచ్చుగావుంటే ఒక్క దెబ్బతో విజయాన్ని సాధించవచ్చు. అన్ని విషయాలలో సిద్ధంగావున్న రక్షణశ్రేణులను జయించటంయెప్పుడైనా జరిగితే అకస్మాత్తు దాడివల్ల నేజరగాలి." కల్నల్ మొరట్టా రక్కా- నాజీజర్మనీ యుద్ధపద్ధతిని యిలా సిద్ధాంతీకరించాడు.

1. ప్రథమశ్రేణికి చెందిన సైన్యం ఆకస్మికంగా బలవత్తరంగా

అతిత్వరితంగా దాడిని శత్రువులు సైనిక సమీకరణ చేస్తూ వున్న ప్రదేశంలోకి సాగించి శత్రుదేశంలో భయోత్పాతాన్ని వ్యాపింపచెయ్యాలి. 2. అనివార్యంగా అమితత్వరితంగా దాడులపై దాడులనుసాగిస్తూ వుండాలి. జర్మనీ మంత్రివర్గపత్రికలో టాంకు దళ కమాండరు జనరల్ గొడేరియన్ యిలా నాజీ వ్యూహాన్ని గురించి వ్రాశాడు. "ఒకే రాత్రి విమానాలు మోటార్లు, టాంకులు, సైనిక దళాలు అకస్మాత్తుగా బయలుదేర దాడిని ప్రారంభిస్తాయి. మొదటి దెబ్బతో దాడిచేయబడే దేశం యొక్క ప్రారిశ్రామిక ముడిపదార్థాల నిచ్చు జిల్లాలను కైవశం జేసుకుంటాయి. లేకపోతే యుత్పత్తిని సాగించటానికి పనికిరాకుండా సర్వనాశనం చేస్తాయి. శత్రువుయొక్క ప్రభుత్వ సైనిక కేంద్రాలు నష్టపడతాయి. రాకపోకల సైన్యాలు చెల్లాచెదరు చేయబడతాయి. దూరాన్నిబట్టి అడ్డుకొనే శక్తిని బట్టి శత్రుదేశంలో చాలావరకు మొదటి దాడివల్లనే పోగలుగుతారు.

మొదట విమాన, మోటారు, దళాలు, దాడిని జరుపుతాయి. తరువాత మోటారు పదాతి దళాలు దాడి జరిపి, ఈ ప్రదేశాన్ని ఆక్రమించుకొని విమాన మోటారు దళాలను ముందుకు నడుపుతాయి, కవచదళాలు ఒకసారి తమలక్ష్యాలను చేరుకున్నతరువాత ఆగక తమవేగాన్ని,పనిచేయుగలవైశాల్యాన్ని వుపయోగించుకొని శత్రురాకపోకల్లోకి నెట్టుక పోవటానికి యత్నిస్తాయి. విరామం లేకుండా శత్రువుపై దెబ్బమీద దెబ్బ కొట్టి శత్రు యుద్ధ రంగాన్ని వ్యాపించి సరిహద్దు దాకా నెట్టుకొని వెళ్తారు. విమాన దాడులు శత్రుసిల్వదళాల నెదుర్కొని వాటిని రాకుండా చేస్తాయి." దీనిమీద ఆధారపడే నాజీజర్మనీ వ్యూహముంది.

నాజీవ్యూహంలో యుద్ధంయొక్క వివిధస్థితులను గుర్తించినట్లులేదు. మొదటిస్థితికి సంబంధించినంత వరకు నాజీ వ్యూహం ఆచరణయోగ్యంగా వుంది. యుద్ధప్రారంభం, యుద్ధగమనం, యుద్ధఅంత్యం ఒకేకార్యంగా భావించింది. ఏకకార్యయుద్ధం అనుకున్నది. అరుణవ్యూహం యిది గ్రహించే క్రమాభివృద్ధి ప్రయత్నాన్ని సాగించింది. నాజీవ్యూహం దీర్ఘకాలయుద్ధంలో పనిచేయదు. నాజీవ్యూహమంతా శ్మలఫెన్‌ప్లాను ప్రకారమేవుంది. శ్మలఫెన్‌ప్లాను ఈమూడు విషయాలమీద ఆధారపడివుంది. 1. స్వల్పకాలయుద్ధమే సాగించాలి. 2. సైనిక బలాన్ని సమకూర్చుకొని పడమరదేశాలలో యాజమాన్యాన్ని సంపాదించాలి. 3. శత్రువునెదుర్కొవటం,చుట్టుముట్టడం, నాశనంచేయుటం, మొదలగు కార్యాల నవలంబించాలి. ఈ పద్ధతిలో స్వల్పకాలయుద్ధంజరపాలి అనేదేముఖ్యలోపం. నాజీజర్మనీ ఈ ప్లానునుకూడ రష్యా జర్మనీయుద్ధంలో మించిపోయింది. శ్మలఫిన్‌రష్యాపై మెరుపుదాడిని ప్రయోగించి జయంపొందటం అసంభవమన్నాడు.

నాజీ వ్యూహంలో విమాన దళాలకు ప్రాముఖ్యత హెచ్చు. సైన్యంలోని వివిధభాగాలు వేటికవే స్వతంత్రంగా

పనిచేస్తాయి. ఒకదానికి మరొకదానికి సహకారం తక్కువ. మెరుపుదాడులలో విమానదళాలకు, నాజీవ్యూహము ప్రాధాన్యతయిస్తుంది. మెరుపుదాడులవల్ల దూరంగావున్న శత్రుప్రదేశాలనుగూడ నెదుర్కొని శత్రువుల పదార్థబలాన్ని, నైతిక పట్టుదలను చెడగొట్టవచ్చునని జర్మనుయుద్ధ మంత్రివర్గ పత్రిక ప్రకటించింది.

గ్రేట్ బ్రిటన్

బ్రిటిషు ప్రభుత్వం తన ఆయుధ బలాన్ని పెంచటానికి అవలంబిస్తున్న కార్యక్రమాన్ని 1936 మార్చి, 1937 ఫిబ్రవరి, 1938 మార్చి నెలల్లో తెల్ల పుస్తకాల (white books)ద్వారా ప్రకటించింది. పరిశ్రమల్ని, యుద్ధపద్ధతులమీద పెట్టటానికి, మారణ యంత్రాలను అభివృద్ధి చేయటానికి యత్నించింది. బ్రిటనుకు బలమైన ఆర్థిక శక్తి వుంది. ముడిపదార్థాలు, యుద్ధ పరిశ్రమలను అభివృద్ధి చేయటానికి కావలసిన యితర పదార్థాలు యున్నవి. పరిశ్రమలలోగూడా బ్రిటను శక్తి ఎన్నదగిందే. కాని యుద్ధ పరిశ్రమలను బ్రిటను నిర్లక్ష్యము చేసింది. 1914 సం॥లో కంటెగూడా బ్రిటిషు నావికాబలము బలహీనముగా వుంది. 1914 లో 69 యుద్ధ నావలు, 108 క్రూయిజర్లు వున్నాయి. 1938లో 15 యుద్ధ నావలు, 57 క్రూయిజర్లు మాత్రమే యున్నవి. అందుకే 1937 సం॥లో 5 యుద్ధ నావలు, 21 క్రూయిజర్లు, 5 విమాన వాహక నావలు, 49 డిస్ట్రాయర్లు, 19 సబ్ మెరీన్లు తయారు చేయటానికి నిశ్చయించింది. ఈ నావికా నిర్మాణ కార్యక్రమము పూర్తి అయితే 376000 టన్నులనుండి 547000 టన్నులవరకు అభివృద్ధిచేసినట్లే. బ్రిటనుతోపాటు జర్మనీగూడా నావికా పరిశ్రమను నిర్లక్ష్యము చేసింది. కాని జర్మనీ యుద్ధ నావలు, యుద్ధ విషయాల్లో అదే తరగతికి చెందిన బ్రిటిషు నావలను పెంచుతాయి. ఇతర రాజ్యసహకారము లేనిదే 1914 సం॥లో లాగా బ్రిటనుకు ఉత్తర సముద్రాధిపత్యము నిలవదు. మధ్యధరా సముద్రంలో ఆధిపత్యాన్ని సంపాదించటానికి పోటీ చేస్తున్న ఇటలీ నెదుర్కోవాలంటె యింకా మిత్ర రాజ్యాలను సంపాయించాలి. తన బలాన్నంతా కేంద్రీకరించాలి. కాని స్పెయిన్ యాక్సిసు రాజ్యాలవైపుకు చేరతే బ్రిటనుకు కష్టము కలుగుతుంది.

పసిఫిక్ సముద్రంలో బ్రిటను సంపూర్ణంగా రక్షణవిధానాన్ని అనుసరించవలసిందే. బ్రిటనుకుచెందిన చైనాదళంలో 6 క్రూయిజర్లు, ఒకవిమానవాహకనావ, ఒక ఫ్లోటిల్లామడరు, 9 డిస్ట్రాయర్లు మాత్రమే యున్నాయి. యిచట స్వతంత్రంగా పనిచేయుటకు సాధ్యంకాదు. బ్రిటిషువిమాన పరిశ్రమ అభివృద్ధి చేయటం ప్రారంభించారు. కాని నాణ్యమైనవి తయారుకావడం లేదని 1939 లో విమర్శనలు బయలుదేరాయి. 1938 లో తయారైన 1540 విమానాలలో 840 బాంబర్లు, 1940 నాటికి 3000—4000 విమానాలు తయారుచేయబడునని అంచనావేయబడ్డది. బ్రిటనుకు పైలట్లకొరత చాలవున్నది. 6700 మంది

మాత్రమే వున్నారు. బ్రిటిషుసైన్యం, ఆయుధబలంలోను, శాస్త్ర పరిజ్ఞానంలో వెనకబడివుండటాన రక్షణ విధానానికి మాత్రమే పనికివస్తాయి.

బ్రిటిష్‌దీవులు సముద్రమధ్యంలో ఉండడంవల్ల జర్మనీ తొందరలో మెరుపుయుద్ధాన్ని సాగించడానికి వీలుగాదు. ఈ నైసర్గిక అనుకూలతను ఉపయోగించుకునే బ్రిటిష్ ప్రభుత్వం రక్షణవిధానాన్ని తయారు చేసుకున్నది.

ఫా సి స్టు ఇ ట లీ

ఇటలీకి యుద్ధశక్తి చాల తక్కువ. ముడిపదార్థాలు యుద్ధ పరిశ్రమలకు కావలసిన వస్తువులు చాల కొరతవుంది. ఈ క్రింది పట్టిక తనకు కావలసిన ముడి పదార్థాలలో యిటలీ ఎంత వుత్పత్తి చేయగలిగినది తెలియజేస్తుంది:

పదార్థం	కావలసిన పదార్థాలు	కావలసినదాంట్లో వున్న వంతు
నూనె	100	0.7
బొగ్గు	100	3.2
రబ్బరు	100	0
క్రోమియము	100	0
ఇనుము, ఉక్కు	100	37.1
ఉల్‌ఫ్రామ్	100	0
ఫాస్ఫేట్సు	100	0
మాంగనీస్	100	14.2
రాగి	100	3.2
సీసము	100	69.7

యుద్ధ నావలకు 35 లక్షల టన్నుల వుక్కు, 20 లక్షల టన్నుల ఇనుము కావాలి. ఇటలీకి దీనిలో సగముకూడ లేదు. 2000 విమానాలున్నాయి. కొన్ని విషయాలలో విమాన పరిశ్రమ జర్మనీని మించింది. ఉన్న అవకాశాల నన్నిటిని వుపయోగించి ఫాసిస్టు ఇటలీ పరిశ్రమల నన్నింటిని యుద్ధమున కుపయోగపడేటట్లు పెట్టింది. ఇటలీకి జనసంఖ్యాబలము తగినంతగా వుంది. కాని ఆయుధాలు సరిపోయినన్ని లేవు. 10000 మంది పైలట్లున్నారు. వీరికి గురి తక్కువ. 1200 టాంకులున్నాయి. 1935 నుండి నావికా పరిశ్రమల నభివృద్ధి చేయటానికి సర్వవిధాల ప్రయత్నం చేస్తుంది. మధ్యధరా సముద్రం మీద ఆధిపత్యం సంపాయించటానికి యీ నావికాభివృద్ధి వుద్దేశింపబడ్డది. ఈ పోరాటానికి కావలసిన కీలక ప్రదేశాలు కూడా తమకున్నాయి. కాని పడమర భాగములో కొన్ని ముఖ్య ప్రదేశాలు ఫ్రాన్సు చేతులలోను, తూర్పు భాగములో బ్రిటను చేతులలోను వున్నాయి. ఇచట బ్రిటనుతో పోరాటము తప్పదు. ఇటలీ వ్యూహం నాజీ వ్యూహాన్ని అనుసరిస్తుంది. కాని జయాన్ని సంపాదించే శక్తి లేదు. మొదట దాడి జరిపినా కొన్ని రోజులకంటే నిలువలేదు.

జ పా ను

జపాను జర్మనీ స్నేహఒడంబడికవల్ల జపాను యూరపు యుద్ధసన్నాహాలలోనికి లాగబడింది. ముడిపదార్థాలుపరిశ్రమలు

జపానుకుతక్కువ. ఇనుము, మాంగనీసు, నూనె, రబ్బరు, దూది, వున్ని మొదలగు ముఖ్య పదార్థాలు లోపించి వున్నాయి. తనకు కావలసిన దానిలో సగం రాగి, జింకు, (తుత్తునాగం) వున్నది. అల్యూమినియం, సత్తు, సీసం, నూనె చాల తక్కువ. ఇనుము, ఉక్కు పరిశ్రమలు యుద్ధసమయంలో కావలసినంత తయారు చేయలేవు. శాంతి సమయాలో కూడ యుద్ధ పరికరాలను విదేశాలనుండి తెప్పించుకోవాలి. టాంకులు విమానాలు వృత్పత్తి చేసే పరిశ్రమలు లోపభూయిష్టంగా వున్నాయి. మామూలు అనుకొనే దానికంటె జపానుకు యుద్ధానికి పనికి వచ్చే జనసంఖ్యాబలం చాలా తక్కువగా వుంది. 320000 సైన్య ముంది. వీరు సుశిక్షితులైనవారే: సైనిక శాస్త్ర పరిజ్ఞానము చాల తక్కువ. మోటారు బలం, యంత్రశక్తి చాల తక్కువ. 800 - 1000 టాంకు లున్నవి. 2 టాంకు రెజిమెంట్లు పదాతిసైన్యాని కంపబడ్డాయి. టాంకు లంత నాణ్యమైనవి కావు. 1000 విమానా లున్నాయి. వీటి వేగం 150-180 మైళ్లుంటుంది. $1\frac{1}{2}$ టన్నులు బరువుమోయగల్గుతాయి. పైలట్ల సంఖ్య చాల తక్కువ. 1936 లో 300 మంది శిక్షణను పొందారు. వీరికి నైపుణ్యం లేదు. జపాను సైని కాధికారులు సైన్యాన్ని సంస్కరించటానికి సర్వప్రయత్నాలు చేస్తున్నారు. 15 డివిజనుల సైన్యం 25 డివిజనులకు పెంచబడ్డది. కాని ఈ సంస్కారం చాల నెమ్మదిగా సాగుతూవుంది.

అమెరికా సంయుక్త రాష్ట్రాలు

1937 సం॥ రెండవ అర్థభాగంలో అమెరికా యుద్ధ సన్నాహాలను ప్రారంభించింది. అమెరికా యూరపులో తన లాభాలను కాపాడుకోవటానికి బ్రిటనుద్వారా నేలమీద యుద్ధం చెయ్యాలి. పసిఫిక్ సముద్రంలో జపానుతో నావికా యుద్ధం చెయ్యాలి. అమెరికా నావికాబలం ప్రథమశ్రేణికి చెందింది. ముడిపదార్థాలు సమృద్ధిగా వున్నాయి. యుద్ధ సమయంలో బ్రిటనుకు యిది సరఫరా చేస్తుంది. 1930-35 ల మధ్య అమెరికా విమాన పరిశ్రమ ప్రపంచంలో ప్రాముఖ్యత పొందినది. అప్పటికి రష్యా అమెరికాను మించినది. 1938 వరకుకూడా బహు సంఖ్యలో విమానాలను వుత్పత్తి చేయలేదు. 1938లోనే నావికా విమాన పరిశ్రమలను వృద్ధిచేయ ప్రారంభించింది. అమెరికాకు 15 యుద్ధ నావలు, 17 క్రూయిజర్లు, 206 డిస్ట్రాయర్లు వున్నాయి. అమెరికా పసిఫిక్ సముద్రంలో ఆయువుపట్లయిన ప్రదేశాలు తన చేతిలో లేకపోవటాన బ్రిటనుతో కలసి రక్షణ విధానాన్ని అవలంబించవలసిందే.

నానాదేశాల మిలిటరీ బలాలు

అంతర్జాతీయ రంగంలో వైరుధ్యాలు

ప్రపంచంలోని ప్రభుత్వాల నన్నింటిని నాలుగు తరగతులుగా విభజించవచ్చు. ఈ విభజన దేశంలోని ప్రభుత్వ స్వభావాన్నిబట్టి, విదేశ విధానాలనుబట్టి జరగాలి. 1. చాలినన్ని వలసదేశాలుండి యిదివరకునుండి వున్న సామ్రాజ్యాన్ని నిలబెట్టుకోవాలి అనే ఉద్దేశంతో విదేశాంగ నీతులను నడుపుతూ యున్న బ్రిటను, అమెరికా దేశాలు. 2. వలస దేశాల కొరకు సామ్రాజ్య విస్తరణకొరకు సైనిక బలాన్ని పెరివిగా చేర్చుకొని, యూరపులో ఆధిపత్యాన్ని సంపాయించుకోవా లనుకుంటూన్న జర్మనీ, పసిఫిక్, ఆసియా ఖండంలో ఆధిపత్యం సంపాయించుకోవా లనుకుంటున్న జపాను, మధ్యధరా సముద్రంలో పైచేయి అనిపించుకోవా లనుకుంటున్న ఇటలీ రెండవ తరగతికి చెందుతాయి. బలహీన దేశాలను దురాక్రమణ చేయాలని బలమైన దేశాల ప్రాబల్యం తగ్గించాలని వీటి వుద్దేశ్యం. 3. స్వదేశంలో ప్రజాస్వామ్యానికి అనుగుణ్యమైన ఆర్థిక విధానాన్ని అవలంబించి, తన చుట్టూ నున్న పెట్టుబడిదారు దేశాలనుండి తనను రక్షించుకోడానికి సైనికబలాన్ని చేకూర్చుకొని శత్రువులు దాడిచేస్తే తిరుగు దాడి చేసి శత్రువులకు పాఠాలను నేర్పాలనుకుంటూన్న సోవియట్ రష్యా మూడవ తరగతికి చెందుతుంది. 4. స్వసంరక్షణకు సంపూర్ణ శక్తిలేక

యేమిచేయటానికి మార్గంలేక యున్న టర్కీ, స్వీడన్, ఇరాన్, చైనా మొదలైన చిన్న రాజ్యాలు నాల్గవ తరగతికిందకు వస్తాయి. ఈ రెండవ వర్గానికి చెందిన జర్మనీ, ఇటలీ, జపాను ప్రభుత్వాలు ఆధిపత్యాలను కోరటంవల్ల మొదటి తరగతికి వ్యతిరేకం. దాడిచెయ్యాలని, దురాక్రమణకు వుద్దేశించటం వల్ల మూడు, నాల్గు తరగతులకు పరమ శత్రువులు. కాని ఈ వైరుధ్యంలో చాలా భేదముంది. మొదటి తరగతి ప్రభుత్వాలైన బ్రిటను, అమెరికాలు జర్మనీ, ఇటలీ, జపాను ప్రభుత్వాలను మార్చి తమ కనుకూలమైన తమతో పోటీకి రానట్టి ప్రభుత్వాలను యిప్పుడున్న జపాను, ఇటలీ, జర్మనీ ప్రభుత్వాల స్థానంలో నిలబెట్టాలంటాయి. కాని సోవియట్ రష్యా అన్ని దేశాలలోను ప్రజలను, ఇతర దేశాలను పీడించని ప్రజల ప్రభుత్వాలు ప్రజల బలంవల్ల రావటం అవసరమంటుంది. అవసరమైతే ప్రజా వుద్యమాలకు సహకార సానుభూతుల నందిస్తుంది. వలసదేశ స్వాతంత్ర్యాలను వాంఛిస్తుంది. స్వతంత్ర దేశాల రక్షణను కోరుతుంది. ఇది మొదటి రెండు తరగతుల దేశాలకు విరుద్ధమే.

ఒకటి రెండు తరగతుల దేశాలమధ్య నున్న వైరుధ్యం పెరిగిపెరిగి 1939 ఆగస్టు 31-వ తేదీన రెండవ సామ్రాజ్యవాద యుద్ధంలో బయటపడ్డది. రెండవ మూడవ తరగతుల

కున్న వైరుధ్యం 1941 జూన్ 22-వ తేదీన సోవియట్ రష్యా నాజీ జర్మనీ యుద్ధంలో బహిర్గతమైంది.

ప్రస్తుత పరిస్థితులలో 1, 3 తరగతుల దేశాలు రెండవ తరగతి ప్రభుత్వాలపై కలిసి యుద్ధంసాగిస్తున్నట్లు కనపడుతుంది. సామ్రాజ్యకాంక్ష, పరరాజ్యపిపాస యెపుడూ ఒకటి కాలేవు. వర్గస్వభావం నశించదు. రెండవవర్గం బలహీనపడితే మొదటివర్గం మరల ఆస్థానాన్నాక్రమించి యుద్ధం సాగిస్తాయి. నాల్గవతరగతికిచెందిన దేశప్రభుత్వాలు తమఆస్తిత్వాన్ని కాపాడుకోటానికి ప్రాకులాడుతాయి. ప్రస్తుతం ప్రాముఖ్యత వహిస్తున్న తూర్పురంగం, ప్రాముఖ్యత వహించబోతున్న పసిఫిక్ దూరప్రాచ్య రంగాలలోని సైనికబలాలను పోల్చిచూద్దాం.

తూర్పురంగం.

సోవియట్ రష్యా—నాజీ జర్మని

అరుణసైన్యం నాజీసైన్యం యూరప్‌లో రెండు స్తంభాలు. వీటిని రాచకీయంగా, శాస్త్రీయంగా పోల్చవచ్చు. జర్మనుసైన్యంతోపోల్చతగింది ఒక్కఅరుణసైన్యం మాత్రమే. హైటలర్ నాయకత్వాన నడుస్తువున్న నాజీసైన్యం: వార్కర్లలోని సైన్యాధిపత్యంక్రింద సాగుతూన్న అరుణసైన్యము., రెంటికి నిర్మాణంలోను, యుద్ధపరికరాలలోను, యుద్ధసిద్ధాంతాలలోను, రాకపోకలు కలిగియుండటంలోను,పోలికవుంది. రెండుసైన్యాలు

అధికసంఖ్యలో సమీకరణ చేయబడ్డాయి. రెంటికి చలనశక్తి అధికం. రెండుసైన్యాలు పరిశ్రమలమీద ఆధారపడ్డాయి. మోటారుబలం, యంత్రబలం, రెంటికి హెచ్చుగావుంది. దాడి చేయటానికి అవసరమైన టాంకులు, విమానాలు రెంటికి అధికంగా వున్నాయి. యుద్ధవ్యూహాలలోకూడా పోలికలున్నాయి.

అరుణసైన్యం నాజీ సైన్య అనుభవాలను చక్కగా గ్రహించిందన్న విషయం నిర్వివాదాంశం. రెండుసైన్యాలు నిర్మాణంలో ఒకేమాదిరిగా వున్నప్పటికి వాటి కాధారమైన మూలశక్తులలో చాల భేదముంది. యుద్ధశక్తి, యుద్ధవ్యూహాలువేరు, సైన్యాని కుపకరించే జనసంఖ్యాబలం, ముడిపదార్థాలు ఆర్థికఅవకాశాలు మొదలగువాటిలో సోవియట్ రష్యాకు పరిస్థితులు అనుకూలంగావున్నాయి. జర్మనీ సైనికబలం చాలా కొద్దికాలంనుంచే అభివృద్ధి చెందుతోంది. ఉక్కు, యినుము, పరిశ్రమలలో 1936 సంవత్సరంలో రష్యా జర్మనీని మించింది. జర్మనీకంటె రష్యాకు 5 రెట్లు తిండిపదార్థా లున్నాయి. 10,200,000,0 టన్నుల ధాన్యం రష్యాకుంది. 210,00,000 టన్నులధాన్యం జర్మనీకి వున్నది. రష్యాకు జర్మనీకంటె 3½ రెట్లు పశుసంపద వుంది. 1650,00000 పశువులు రష్యాకు 49000000 పశువులు జర్మనీకి వున్నవి. ముడిపదార్థాల సరఫరా జర్మనీకి చాలతక్కువ. యుద్ధపరికరాలకు అవసరమైన ముడిపదార్థాలలో జర్మనీకున్నది బొగ్గు నైట్రోజిన్ మాత్రమే. రష్యాకు ముడిపదార్థాల సరఫరా బాగావుంది.

ముడిపదార్థం	జర్మనీ	రష్యా
నూనె	30	100
ఇనుము	28	100
రాగి	11	0
మాంగనీసు	0	100
బాక్సైట్	7	100
తుత్తునాగం	48	100
క్రోమియం	0	100
రబ్బర్	25	58
ప్రత్తి	0	100

ఈ పై పట్టిక రష్యా జర్మనీలకు కావలసిన ముడిపదార్థాలలో వేరువేరుగా నూటికి యెంతెంతవున్నది తెలియజేస్తుంది. జర్మనీ ముడిపదార్థాలకొరకు పూర్తిగా విదేశాలమీద ఆధారపడివుండాలి, రష్యాకు స్వయంపోషకత్వం వుంది.

మొదటిసారిగా తూర్పురంగంలో జనసంఖ్యా బలానికి ప్రాధాన్యం వస్తుంది. సోవియట్ రష్యాలో ముడిపదార్థాలు పరిశ్రమలు, ఇంజనీరింగు బాగా అభివృద్ధిచెంది, సైనికోపయోగకరంగా యుండడమే దీనికి కారణం. ముడిపదార్థాలు సక్రమంగా సరఫరా చేయటంవల్ల పరిశ్రమలు, అయుధాలను హెచ్చుగా యుత్పత్తిచేసి, జనసంఖ్యా బలాన్ని సైనిక బలంగా మార్చగలుగుతున్నాయి. 1934 లో వాన్ మెడ్జిల్ వైమానిక బలం 4 లక్షలదాకా వుంటుందని అంచనావేశాడు. నవీన

యంత్రాలు, ఆయుధాలు యెక్కువ సంఖ్యతో సైన్యాన్ని సమీకరణచేసే అవసరాన్ని తెచ్చిపెట్టాయి. జనరల్ డిజెనీ లెక్కలప్రకారం ఒక్కొక టాంకుకు 46 మంది, విమానానికి 60 మంది సుశిక్షితులైన వారుండాలి, రష్యాకు టాంకుకు 70 మంది, విమానానానికి 3125 మంది తరిఫీదు పొందినవారున్నట్లు సైనిక నిపుణులు అంచనా వేస్తున్నారు. జర్మనీకి రష్యాకంటె జనసంఖ్యాబలం చాల తక్కువ. పారిశ్రామిక బలం సరిసమానంగా యున్న జర్మనీ రష్యాల యుద్ధశక్తిని పోల్చి చూస్తే, యుద్ధానికి పనికివచ్చే జనసంఖ్యాబలం, ముడిపదార్థాలు అధికంగా వున్న రష్యాదే పై చేయి.

ఆయుధ బలం

ఇపుడు మనం రెండు దేశాలను సైనిక దృక్పథంతోటి చూద్దాము. ఏది హెచ్చు ఆయుధబలం కలిగివుందని మనం తెలుసుకుందాం. జర్మన్ కాల్బలం అన్ని రకములైన ఆయుధాలను కలిగివుంది. సోవియట్ రష్యా పదాతి బలసన్నాహం బాగా తెలియదు. వాటియంతట అవే పనిచేసే ఆయుధాలు నాలుగురెట్లు, మరఫిరంగులు $2\frac{1}{2}$ రెట్లు సోవియట్ రష్యా అభివృద్ధి చేసింది. జర్మన్ కాల్బలానికి మరతుపాకులు, మర ఫిరంగుల బలం రష్యా కాల్బలంకంటె కొంచెం అధికం. సోవియట్ కాల్బలానికి చెందిన మోటార్లు, టాంకు వ్యతిరేక శతఘ్నుల బలం జర్మనీ కాల్బలంకంటె హెచ్చుగా వుంది. అంతేకాకుండా విమాన బలంలోను, ఆయుధ బలాలలోను అరుణ కాల్బలాంది

పై చేయి. అరుణ సైన్యంయొక్క మారణశక్తి వీలున్నంత వరకు పెరిగింది. 1935 సం॥లోనే దూరప్రాచ్య రంగంలోని సైన్యాన్ని వదలిపెట్టి జర్మనీకి రెట్టింపు విమానబలం, రెట్టింపు టాంకుబలం వుంది. 3000 ప్రథమ శ్రేణికి చెందిన విమానాలు 12000 టాంకులు సోవియట్ రష్యా కున్నాయని, 4000 విమానాలు, 5000 టాంకులు జర్మనీ కున్నాయని 1938లో అంచనా వేశారు. రష్యాకు 60 వేల పెర-చోట్ సైన్యముంది. జర్మనీకి 15 వేలు మాత్రమే. టాంకు విమాన వుత్పత్తిని రష్యా ముందు మొదలెట్టటంవల్ల జర్మనీకంటె అనుభవం నైపుణ్యం అధికంగా వుంది. కల్నల్ వాన్‌బుల్ యిలా వ్రాశాడు: "సోవియట్ రష్యా కొద్దికాలంలోనే అన్ని దేశాలను-అమెరికాను కూడ విమానాల వుత్పత్తిలో మించింది, ఏ దేశానికికూడ ఈ పరిశ్రమలో సోవియట్‌తో పోటీచేయుట సాధ్యంకాదు." రష్యా విమాన పరిశ్రమలో 250000 మంది, జర్మనీ విమాన పరిశ్రమలో 120000 మంది కార్మికులు పనిచేయుచున్నారు. 1936లో రష్యా 3000, జర్మనీ 500 విమానాల నుత్పత్తి చేశాయి. రష్యాకు జర్మనీకంటె 30 రెట్లు ట్రాక్టర్లున్నాయి. 1938లో 450000 ట్రాక్టర్లు రష్యాకున్నాయి. ట్రాక్టరు రాకపోకలకు కొద్ది మార్పులతో టాంకుగాను ఉపయోగపడుతుంది. అంతేకాకుండా సోవియట్ రష్యాలో వ్యవసాయ పరిశ్రమలో టాంకులను ప్రవేశపెట్టటంవల్ల టాంకులను నడుపుతూన్న రైతులందరు యుద్ధసమయంలో మోటారు డ్రైవర్లుగా పనికివస్తు

న్నారు. వీరికింకా కొద్ది శిక్షణ యిస్తే పైలట్లుగా, మర ఫిరంగుల దళంగా, సబ్‌మెరీన్ డ్రైవర్లుగా పనికివస్తారు. ఈ విషయంలో జర్మనీ రష్యాతో పోటీ చేయలేదు.

ఇక ఆయుధాల నాణ్యాన్ని ఆలోచిద్దాం. అరుణ విమానదళం నాణ్యమైందని ప్రథమశ్రేణికి చెందని స్పెయిన్ యుద్ధంలో రుజువైంది. సోవియట్ వ్యతిరేక పత్రికైన "ఫర్నల్" రష్యా విమానం జర్మనీ విమానంకంటె 50 మైళ్ళు అధిక వేగంతో పోతుందని వ్రాసింది. రష్యా బాంబుల నాణ్యాన్ని, అవి పడి నాశనమయ్యే ప్రదేశ వైశాల్యాన్ని చూచి విదేశ సైనిక నిపుణులు ఆశ్చర్యచకితు లయ్యారు. రష్యా 76 మిల్లిమీటర్ల తుపాకీ 8 మైళ్లు పారుతూంది. జర్మనీ 77 మిల్లిమీటర్ల తుపాకి 7 మైళ్ళు మాత్రమే పోతూంది. రష్యా టాంకులు నాణ్యమైనవి, అనేక రకాలకు చెంది వున్నాయి. జర్మనీకి తేలిక విమాన వ్యతిరేక శతఘ్నులు దూరదర్శిని యంత్రాలు రష్యాకంటె మంచివున్నాయి. సోవియట్ నావికా పనిముట్లు, విమానదళం జర్మనీకంటే అనేకరెట్లు నాణ్యమైనవి. రసాయని కాయుధాల్లో జర్మనీ పైచేయి యని విస్తూంది. రసాయని కాయుధాన్ని వుపయోగించటానికి విమానదళం బలమైన ఫిరంగిదళం కావాలి. వీటిలో రష్యాదే పైచేయి.

కాబట్టి ఆయుధాల నాణ్యంలోను, ఘనపరిమాణంలోను, జర్మనీ కంటె రష్యా ముందున్నది. "యూరప్‌లో విశాలమైన దేశం. కావటాన

రష్యాపై జయప్రదంగా విమానదాడిని జరపటానికి వీల్లేదు. విశాలమైన మైదానా లున్నాయి. జనసంఖ్యతక్కువ. ప్రభుత్వ కేంద్రాలు, పారిశ్రామిక కేంద్రాలు సరిహద్దుకు చాలా దూరంలో వున్నాయి. రక్షణ విషయాలలో రష్యా నైసర్గికంగా ఆయువుపట్టు. తన రక్షణకు భయపడ నవసరం లేదు. రష్యాకంటె 60 రెట్లు అధికంగా జర్మనీ విమానదాడులకు గురి కావటానికి అవకాశ ముంది"అని గాండర్ బర్గువాన్ మైజీ(జర్మనీ విమాన నిపుణుడు) చెప్పాడు. జర్మనీ సైన్యంతో అరుణ సైన్యం పోల్చ తగింది మాత్రమే కాకుండా పై చేయి యని సైనిక నిపుణులు అంగీకరించారు.

రష్యా జర్మనీ కంటె ముందు ప్రారంభించి నిర్మాణ యుతంగా సైనికబలాన్ని పెంచింది. 3, 4 సంవత్సరాలలో సైన్యాన్ని ఆయత్తపరచ వచ్చు. ఆయుధ సన్నాహాలను చేయ వచ్చు కాని సుశిక్షితులైన సైన్యాధికారులను తయారు చేయటం సాధ్యం కాదు. 1933 నుంచే జర్మనీ సైనికబలాన్ని చేకూర్చుకోవటం ప్రారంభించటంవల్ల అధికారులలోటు జర్మనీకి చాలా వుంది. 1939 లో మామూలు శిక్షణను పొందిన చిన్న అధికారులను కూడా కల్పితే, 100000 మంది జనరల్ స్టాఫులో పనిచేయువారు జర్మనీ కున్నారు. సుశిక్షితులైన అధికారులు రష్యాకు 4 లక్షల మంది వున్నారు. నాజీ జర్మనీ సర్వప్రయత్నాలను చేసినా యీలోటును సర్దుకోవటం సాధ్యం కాదు.

సైనిక వ్యూహం

నాజీజర్మనీ మెరుపుదాడి యుద్ధ వ్యూహాన్ని వుపయోగించి, సోవియట్ మీద బాల్టిక్ రాజ్యాలగుండా, లెనిన్‌గ్రాడ్‌ను లక్ష్యంగాపెట్టుకొని, మిన్స్కు మీదుగా మాస్కోను లక్ష్యంగాపెట్టుకొని యుక్రేనుగుండా కివ్‌ను లక్ష్యంగా పెట్టుకొని మూడువైపులా దాడి సాగించవచ్చు. రష్యాకు సబ్ మెరిన్ బలం ప్రపంచంలోకల్లా అధికంగా వుంది. ఈ బలాన్ని పసిఫిక్ బాల్టిక్ సముద్రాలలో రష్యాపంచుతుంది. రష్యా మెరుపు యుద్ధాన్ని యెదుర్కొని దేశాన్ని రక్షించటానికి తిరుగుదాడి సాగించటానికి "క్రమాభివృద్ధి ప్రయత్నం" అనే విధానాన్ని అవలంబించింది. అరుణ వ్యూహం అనతికాలంలో యుద్ధాన్ని పూర్తిచేయాలి అనే సూత్రాన్ని అంగీకరించదు. జనరల్‌స్టాప్స్ యిలావ్రాశాడు. "బలహీనమైన జర్మనీసైన్యం మీదకూడా, సాహసించి అతిత్వరితదాడిని జయప్రదంగా జరుపుదాం అనే కలను రష్యా జనగల్‌స్టాఫ్ యెప్పుడు కనదు." సోవియట్ రష్యా సర్వశక్తిని వుపయోగించినప్పుడే జర్మనీ తోపిడినిఆపటానికీ, దాన్ని జర్మనీ పరాజయంగా మార్చటానికీ శక్తివుంటుంది. జనరల్ షిలినిస్కీ యిలాచెప్పాడు. "సైనిక సమీకరణ జరిగిన 15 రోజులుతర్వాత శత్రువుమీదకు దాడి జరపాలి అనే కార్యాచరణకు దిగాలి." పేరీకాట్ యిలా చెప్పాడు "సోవియట్‌రష్యాతో కలిసియున్న దేశాన్ని ఓడించటం అసాధ్యం" ఇక సోవియటురష్యా విషయం వేరేచెప్పాలా?

దూర ప్రాచ్య రంగం.

సోవియట్ రష్యా — జపాను

జపాను, జర్మనీ, ఇటలీ దేశాలు కమ్యూనిస్టు వ్యతిరేక ఒడంబడికను చేసుకున్నాయి. ఈ ఒడంబడిక సోవియటు రష్యాకు వ్యతిరేకంగా చర్య జరపటానికే ఉద్దేశింపబడ్డది. 1931 నుండే జపాను రష్యామీద కోరలు దూస్తూవుంది. జర్మనీ రష్యా మీద ప్రారంభించిన ప్రాచ్యరంగంలోని యీ యుద్ధం దూర ప్రాచ్య రంగానికిగూడ వ్యాపించి, రష్యా జపాను యుద్ధంగా పరిణమించవచ్చు. జపాను సైనిక వ్యూహం దాడిచేయటానికే వుద్దేశింపబడ్డది. జపానుకు ముడి సరకులు చాల తక్కువ. అర్థికవిధానం చాల బలహీనంగా వుంది. సోవియటు రష్యాకు ముడి సరకుల కొదువలేదు. యూరల్ పర్వతాలనుండి వ్లాడీహోస్టక్ వరకు విడదీసి, ఈ దూర ప్రాచ్యరంగానికి కావలసిన ముడి సరుకులను యిచటనే యుత్పత్తి చేస్తూవుంది. ఇచట కావలసిన పరిశ్రమలుకూడ స్థాపించబడ్డాయి. ఈ ప్రాంతానికి స్వయంపోషక శక్తి వుంది అని చెప్పాలి. జపాను ఆర్థిక విధానాన్ని గురించి 'మిలటాన్ ఒచన్ బ్లాడెట్' అనే జర్మనీ పత్రిక యిలా ప్రకటించింది: "రష్యా జపాను యుద్ధం జపాను ఆర్థికవిధానం కూలిపోవడంతో అంతమొందుతుంది. ఇప్పట్లో జపాను స్వయంపోషకత్వంకొరకు ప్రయత్నించి లాభంలేదు." 1000 విమానాలు, 1000 టాంకులు, 3 లక్షల సైన్యం జపానుకుంది. విమానాలు, టాంకులు అతి తేలికపారు రకానికి చెందాయి.

పైలట్లకు గురి అతిస్వల్పం. సైన్యాధికారులు సంస్కరణలు పెట్టి, సైనిక నైపుణ్యాన్ని, సంఖ్యను అభివృద్ధి చేయటానికి యత్నిస్తున్నారు.

జపాను దూరప్రాచ్యరంగంలో సోవియటురష్యాకు తెలియకుండా అకస్మాత్తుగాపోయి పైనపడాలని వుద్దేశ్యం. కాని సోవియటురష్యాకు యీ రంగంలో చాలినంత బలంవుంది. 1933—35 సంవత్సరాలలో దూరప్రాచ్య రంగంలో 11 పదాతి దళాలు 4 అశ్వదళాలు టాంకులు, విమానా లున్నాయి. ఈ రంగంలో రష్యాకు సుశిక్షితులైన సైన్యం 2 లక్షలుంది. ఇవి కాక 50 వేల మంది సరిహద్దుదళాల్లోను, సోవియటు మంగోలియాసైన్యదళాలలో లక్షమంది వున్నారు. ఈ సైన్యమంతా మంచి చక్కటితరిఫీదు పొందినది. 1938 నాటికి 5 లక్షలసైన్యముంది. రాష్ట్రాలలో వేరువేరుగా సైనికదళాలున్నాయి. దూర ప్రాచ్యరంగంలో సోవియటురష్యా సైన్యాధికారి మార్షల్ బ్లూచర్, జపానుకు మంగోలియాలో $1\frac{1}{2}$ లక్షల సైన్యముంటుందని అంచనావేశాడు. వ్లాడీహోస్టక్ నుండి బైకేక్ సరస్సువరకు అభేద్యమైన కోటలవరుస వుంది. 3000 విమానాలు 3000 టాంకులున్నాయి. ఇవి నాణ్యంలోను, సంఖ్యలోను ఎప్పుడు జపానుకు రెట్టింపుకుతగ్గవు. రష్యాకున్న సబ్ మెరీన్ బలంలో సగభాగం పసిఫిక్ సముద్రంలోవుంది. జపాను నావికాబలంలో పైచేయి అయినప్పటికి రష్యానేమి చేయలేదు. సైసర్గికంగాకూడ జపాను ఆయువుపట్లు రష్యాచేతిలో వున్నాయి. మంచూరియాకు

మూడువైపులా రష్యాభూభాగాలున్నాయి. సైబీరియాప్రాంతమునుండి జపానుమీద విమానదాడులను జరిపి పరిశ్రిమలను విధ్వంసంచేయవచ్చు. ప్రొఫెసర్ గ్వాయటు యిలాచెప్పాడు. "రష్యా జపానుయుద్ధంలో జపాను ఓడింపబడుతుంది. అంతేకాదు అతి త్వరితంగా ఓడింపబడుతుంది" సోవియటురష్యాయీరంగంలో స్వయంపోషకత్వ విధానం సైనికనిర్మాణం వ్యూహం జపాన్ను మించుతాయి. ఈ ప్రాంతంనుండి జపాను ద్వారా జర్మనీ రష్యాపై దెబ్బకొట్టాలని చూడడం వృథాప్రయాస.

పసిఫిక్ రంగం.

అమెరికా సంయుక్తరాష్ట్రాలు జపానుకున్న ఆర్థికవైరుధ్యాలు, అంతర్జాతీయ మార్కెట్టులో పోటీ, పసిఫిక్‌లో ఆధిపత్యం సంపాయించాలి అనే జపాను కోరిక ఈ రెండు దేశాలకుమధ్య యుద్ధాన్ని తెచ్చిపెట్టవచ్చు. ఈ యుద్ధము పూర్తిగా నావికాయుద్ధమనే చెప్పాలి. జపాను ప్రథమసామ్రాజ్యవాద యుద్ధానంతరం నావికానిర్మాణాన్ని అభివృద్ధిచేసింది. నెగెటోమట్సు అనేయుద్ధనావ, కాంగోయనే యుద్ధక్రూయిజరు జపాను నావికాదళంలో వున్నాయి. ఇవి ప్రథమశ్రేణికి చెందుతాయి. అమెరికాకు 15 యుద్ధనావలు, 17 క్రూయిజర్లు 206 డిస్ట్రాయర్లు, జపానుకు 9 యుద్ధనావలు, 12 క్రూయిజర్లు 105 డిస్ట్రాయర్లున్నాయి. వీటి సంఖ్యాబలంలోను, మొత్తం టన్నులలోను, అమెరికాది పైచేయి. నాణ్యంలో మాత్రం

జపాను నావికాబలాన్నే చెప్పాలి. తేలిక క్రూయిజర్లు జపానుకు 22, అమెరికాకు 14 ఉన్నవి.

నైసర్గిక స్వరూపం జపానుకు అనుకూలంగావుంది. ఉత్తరాన ఖురైల్ దీవులనుండి దక్షిణాన ఫార్మోజావరకు జపానుకు చెందియున్న ప్రదేశమే. హాంకాంగు నుండి షాంఘై వరకు జపానుకు మార్గాలున్నాయి. అమెరికా నౌకాబలం చొచ్చలేని సముద్రభాగం జపానుకున్నది. మెరైనా, పేలే, కెరోలైన్, మార్షల్ దీవులు జపానుకు నావికాశ్రమాలుగా యుద్ధ సమయంలో పనికివస్తాయి. వాల్కేనో, బోనిన్‌దీవులు, ఆస్ట్రేలియా, జపాను దేశాలమధ్య వాయువ్య పసిఫిక్‌లో (south west) రక్షణశ్రేణిగా వున్నాయి. ఈ దీవులు అమెరికా నావల స్వేచ్ఛావిహారానికి ఆటంకం కలిగించవచ్చు. గోం, ఫిలిప్పైన్ దీవులకు యివి హాని కలుగచేయవచ్చు. గోం దీవులను జపాను దీవులు చుట్టుముట్టుతున్నాయి. అమెరికాకు బరువైన ఆయుధాలుగల ఓడలు హెచ్చుగానే వున్నాయి గాని వేగంగాపోయే క్రూయిజర్లు చాల తక్కువ. జపాను నావికా నిర్మాణ కార్యక్రమాన్ని వేగంగా సాగిస్తూంది. 1942 నాటికి జపానుకు 13 యుద్ధనావ లుంటాయి. అపుడు అమెరికాకు 20 యుద్ధనావలుంటేగాని లాభంలేదు. అందువల్ల ఈ ప్రాంతంలో అమెరికా

రక్షణ విధానాన్ని మాత్రమే అవలంబించగలదు. బ్రిటనుకు పసిఫిక్ సముద్రంలో నావికాబలం చాల తక్కువ. నావికాశ్రయాలుయుద్ధరంగమునకుచాలదూరంలోవున్నాయి. వాయువ్య (south west) పసిఫిక్‌లోమాత్రం బ్రిటనుకు కొన్ని బలమైన స్థానా లున్నాయి. హాంకాంగు, సింగపూరు, బోర్నియో శ్రేణి జపానునుండి రక్షించుకోటానికి బాగా పనికివస్తుంది. అమెరికా, బ్రిటను, హాలెండు, ఆస్ట్రేలియా, కలిసి జపానుకు వ్యతిరేకంగా స్వసంరక్షణను సాధించవచ్చు. జపానును జయించాలంటే అమెరికాకు సోవియట్ రష్యా సహాయం అత్యవసరం. 1924 సంవత్సరంలో గోలోవిన్, బెబ్‌నాఫ్‌లు యిలా ప్రకటించారు. "బలమైన రష్యాసహాయంతోనే అమెరికా జపానును ఓడించగలదు." జపాను అమెరికాయుద్ధంలో, అమెరికాకు రష్యా నాలుగువిధాల తోడ్పడగలదు. 1. నేలమీద రష్యా జపానుతో యుద్ధంచేసి ఆసియాఖండంనుండి తరిమివేసినచో, నావికా యుద్ధం సాగించటం జపానుకు కష్టమౌతుంది. సరఫరాలు రాకుండా బంధింపవచ్చు. 2. అమెరికాకులేనట్టి కార్యరంగాన్ని రష్యా యివ్వగలదు. వ్లాడీహాస్టల్, ఒక పెద్దనావికాశ్రయం. ఇది నావలకు కోటవంటిది. ఇది జపానుతీరానికి 500 మైళ్ళలోను, టోకియోనగరానికి 680 మైళ్ళ దూరములోను వుంది. వ్లాడిహాస్టక్ అఖాతంనుండి అమెరికా నావికాబలం జపాను

మీద దెబ్బతీయవచ్చు. 3. సోవియట్ నావికాబలం అమెరికాకు తోడ్పడవచ్చు. పసిఫిక్‌లో రష్యాకు 70 సబ్‌మెరీన్లు ఉన్నాయి. 4. సోవియట్ విమానబలం అమెరికా నావికాబలంతో సహకారంచేస్తూ జపాను నావికాబలంమీద, పారిశ్రామిక కేంద్రాలమీద దెబ్బతీసి జపానును ఓడించవచ్చు. ఆసియాభూభాగంపైన జపాను ఆధిపత్యమువలెనే పశ్చిమపశిఫిక్ సముద్రంలోని జపాను నావికా ఆధిపత్యం యెక్కువకాలముండదు.

నానాదేశాల మిలిటరీ బలాలు

రష్యా — జర్మనీ యుద్ధం

యుద్ధాశయాలు

శతాబ్దాలతరగబడి జారు నిరంకుశత్వముక్రింద కుళ్ళి కృశించిపోతున్న రష్యా పీడిత ప్రజాసామాన్యము కార్మికవర్గ నాయకత్వముక్రింద 1917-వ సం॥లో విప్లవాన్ని జయప్రదముగా సాగించి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించింది. నాటినుండి దేశముయొక్క సర్వతోముఖాభివృద్ధికై పంచవర్ష ప్రణాళికలను సాగించుచూ, సామ్రాజ్యవాదుల పీడనకు గురియైన వలసదేశ జాతీయోద్యమాలకు, పెట్టుబడిదారి దేశాలలోని ప్రజోద్యమాలకు అండగా నిలిచింది సోవియట్ రష్యా. ప్రపంచ ప్రజా పోరాటాలకు తన సానుభూతి సహకారాల నందించింది. ప్రపంచ శాంతిని, బలహీన దేశాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను రక్షించుటకు మొదటినుండి పోరాడుతూ వచ్చింది.

జారు నిరంకుశత్వము మటుమాయమై సోవియట్ ప్రభుత్వ మేర్పడగానే మెన్నో శతాబ్దాలనుండి బానిసత్వములో మునిగియున్న ఫిన్‌లెండుకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదించి, తన ఆదర్శములోని నిదృష్టతను, నిర్మలత్వాన్ని ప్రపంచానికి చాటింది. జపాను సామ్రాజ్యవాదుల క్రూరదాడికి గురియైన చైనాకు, ఫ్రాంకో రాక్షసత్వానికి ఆహుతియైన స్పెయిను ప్రజాసామాన్యానికి ఆయుధాలు, విమానాలు, మందుగుండు సామానులు పంపి తోడ్పడ్డది. 1922 సం॥ నుండి నానాజాతి

సమితికి ఆయుధ విసర్జనా కార్యక్రమాలను అందించి శాశ్వత శాంతిస్థాపనకు యత్నించింది. ఇటలీ, జర్మనీ, జపాను ప్రభుత్వాల రాక్షసత్వాన్ని రూపుమాపి, స్పెయిన్, చైనా, అబిసీనియా, జకోస్లోవేకియాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను రక్షించమని నానాజాతిసమితిలో సోవియట్ ప్రతినిధి పోరాడాడు. పెట్టుబడిదారులు వింటారా? వీరి స్వభావాన్ని గ్రహించే ఆత్మరక్షణకు ప్రపంచ శాంతిని కాపాడటానికి అజేయమైన అరుణ సైన్యాన్ని సృష్టించింది సోవియట్ రష్యా.

సామ్రాజ్యవాదులు ప్రపంచ మార్కెట్లకొరకు ఆధిపత్యముకొరకు ఘోర పోరాటాలను సాగిస్తూంటే, తాను యీ సామ్రాజ్యయుద్ధానికి దూరముగా వుండి లట్వియా, ఇస్టోనియా, లిథువేనియా దేశాలు కోరగానే, తన దేశములోని రాష్ట్రాలతో సమానమైన హక్కులను బాధ్యతలను వీటికిచ్చి యీ దేశాలను యుద్ధపిశాచి నోటబడకుండా రక్షించింది. నాజీ రాక్షసి నోట పడబోతున్న పోలెండులో సగభాగాన్ని తా నాక్రమించి అచటి ప్రజలకు ఆర్థికస్వాతంత్ర్యాన్ని చవిచూపింది. ప్రపంచ శాంతిని, ఆత్మరక్షణను దృష్టిలో వుంచుకొని తన విదేశాంగ నీతిని నిర్ధారణ చేసుకొంది. ఫిన్‌లెండులో అమెరికా, బ్రిటను, జర్మనీ మొదలగు దేశాల పెట్టుబడితో సాగింపబడుతూన్న పరిశ్రమలున్నాయి. తాను మేలెంచి స్వాతంత్ర్య మిస్తే, ఫిన్‌లెండు ప్రభుత్వము యితర పెట్టుబడిదారీ ప్రభుత్వాల చేతిలో కీలుబొమ్మయై వాటితో కలసి కుట్రలు పన్ని రష్యాక్రింద గోతులు

త్రివ్వటము ప్రారంభించింది. ఇది కనిపెట్టి సోవియట్ రష్యా ఆత్మరక్షణకొరకు కొన్ని ప్రదేశాలను యివ్వమని దానికి రెట్టింపు వైశాల్యముగల ప్రదేశాన్ని, కొంత సొమ్మును ముట్టజెప్పుతానని ఫిన్‌లెండు ప్రభుత్వముతో నాలుగు నెలల కాలము రాజీలు నడిపింది.

కుట్రబుద్ధిగల ఫిన్‌లెండు ప్రభుత్వము వినకపోతే, తనకు తప్పనిసరియై, స్వసంరక్షణకు యుద్ధానికి దిగింది. కాని పెట్టుబడిదారీపత్రికలు, రేడియోలు రష్యా దురాక్రమణ వుద్దేశముతోనే యుద్ధము చేస్తూవుందని అమాయికప్రజలలో ప్రచారముచేశాయి. ఇంగ్లీషు కవిసార్వభౌముడు బెర్నార్డుషా వీరికిలా సమాధాన మిచ్చాడు. "ఈ ఫిన్‌లెండు - రష్యాతగాదా బ్రిటిషు, అమెరికా ప్రభుత్వాలు తెచ్చిపెట్టాయి. వీళ్ళు రెచ్చగొట్టకపోతే ఫిన్‌లెండు ఎన్నడో సంధిచేసుకొని సుఖంగాఉండేది. రష్యాకోరిన షరతులలో ఫిన్‌లెండు స్వాతంత్ర్యాన్ని భగ్నము చేసేది ఒకటికూడా లేదు............ప్రపంచములోని పెట్టుబడిదారులంతా తనపై విరుచుకుపడుతూవుంటే ఆత్మరక్షణకవసరమైన ప్రదేశాలను చేబట్టుకోక రష్యాను ఏమిచేయమంటారు?" ఫిన్‌లెండుయుద్ధాన్ని రష్యా ఆత్మరక్షణకొరకే సాగించిందన్న విషయము యిప్పుడు సంపూర్ణముగా ఋజువైనది.

పెట్టుబడిదారీ ప్రపంచరాజకీయాలు వర్గప్రాబల్యము కొరకు జరిగేతంత్రాలే. ఈ వర్గస్వభావాన్ని గుర్తించలేని ప్రజలలో పెట్టుబడిదారీపత్రికలు, రేడియోలు రష్యావిదేశాంగ నీతిని

గురించి దుష్ప్రచారాన్ని చేస్తున్నాయి. రష్యాకొక పంథా లేదని, మొదట జర్మనీతో తరువాత బ్రిటనుతో రాజీచేసుకుంటూ బురఖాలు వేస్తూవుందని ప్రచారము సాగుతూ వుంది. సోవియటు రష్యాతో ఏదేశమైనాసరే, సమానబాధ్యతా గౌరవాలమీద ఒడంబడికలను చేసుకొనుటకు సిద్ధమైతే రష్యాప్రభుత్వము యెప్పుడూ వెనుకంజ వేయలేదు; వేయదు కూడాను. పరమశత్రువుతోనైనా సరే రాజీలు చేసుకోటానికి సిద్ధమే. అంతమాత్రముచేత సోవియటు రష్యా ఒళ్ళుమరచి ప్రమత్తతతో ఆత్మరక్షణకు ఇతరదేశాల సౌజన్యతమీద ఆధారపడదు. తాను రాజీలను భగ్నముచేయదు. ఇతరదేశాలు రాజీ బడంబడికలను భగ్నముచేసి తనపైకివస్తే బుద్ధి గరపుతుంది. ఈ రాజనీతే జర్మనీతో నిరాక్రమణ ఒడంబడికకు బ్రిటనుతో స్నేహఒడంబడికకు దారితీసింది. రష్యా ప్రతినిధి అంకారాలో యిలాచెప్పాడు: "ఇతరుల సహాయముమీద ఆధారపడి, మా యుద్ధవ్యూహాన్ని రచించలేదు. మేము పోరాడవలసివస్తే వంటరిగా శత్రువుతో ఢీకొంటాం. బ్రిటను సహాయమిస్తే తీసుకుంటాం."

ప్రపంచశాంతి మానవ స్వాతంత్ర్య రక్షణ కొరకు పోరాడుతూ వున్న సోవియటు రష్యాపై నాజీ జర్మనీ యీ ఘోరమైన దాడి సాగించటానికి ప్రధానకారణము వర్గశత్రుత్వమేనని చెప్పాలి. సోవియటు రష్యాలో ప్రజాసామాన్యం సర్వసౌఖ్యాలతో తులతూగుతూ వున్నది. జర్మనీ పెట్టుబడిదారులు

ప్రపంచాధిపత్యాన్ని సంపాదించాలని వుద్దేశముతో జర్మనీ లోని కార్మిక కర్షకుల రక్తాన్ని ఒడిచి పిండుతూ వున్నారు. ప్రజలకు తిండిలేదు. యుద్ధకర్మాగారాలలో రాత్రింబవళ్ళు పని చేయాలి. నాజీ జర్మనీ దురాక్రమణకు గురియైన నార్వే, రుమేనియా, ఫ్రాన్సు, యుగోస్లోవియా, బల్గేరియా, పోలెండు, గ్రీసు, జెకొస్లోవేకియాల ప్రజలు నాజీ నరకములో పడి దుర్భర బాధల ననుభవిస్తూ ఉన్నారు. సోవియట్ రాజ్యములోని ప్రజల స్థితికి ప్రక్కనే వున్న నాజీ రాజ్యములోని ప్రజల స్థితికి తారతమ్యం క్రమముగా పెరిగిపోతూవుంది. ఆక్రమిత దేశాలు, జర్మనీ ప్రజలు తిరుగుబాటుకు సిద్ధమౌతూ వున్నారు. ఇది గ్రహించే జర్మనీ పెట్టుబడిదారులు యీ పీడిత ప్రజాసామాన్యానికి ఆదర్శప్రాయంగా వున్న సోవియట్ రష్యాను నాశనము చేయటానికి అకస్మాత్తుగా 1941 జూన్ 22-వ తేదీన అర్థరాత్రివేళ బందిపోటు దొంగలలాగా ఈ నీచమైన యుద్ధానికి దిగారు. సోవియట్ రష్యా స్వసంరక్షణకు పోరాడుతూ, జర్మనీ పెట్టుబడిదారీవర్గాన్ని భూమట్టముచేసి ప్రపంచ శాంతిని కాపాడ నిశ్చయించింది. ఇదే రష్యా యుద్ధ ఆశయము. ఈ యుద్ధము సోవియటు రష్యా ఆత్మరక్షణకొరకేగాక, బలహీన దేశాల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకొరకు, ప్రపంచ పీడిత ప్రజా సామాన్యముకొరకు సాగించుతూ ఉందన్నమాట

ఈ యుద్ధ మెల్లా పరిణమిస్తుంది

నాజీ జర్మనీ యుద్ధము ప్రకటించగానే 'తోకవెంట నారాయణ' అని ఫాసిస్టు ఇటలీ ప్రభుత్వం యుద్ధము ప్రకటించి యీ యుద్ధగుండములోకి దిగింది. స్పెయిన్, ఫ్రాన్సు ప్రభుత్వాలు సానుభూతుల నందించాయి. ఫిన్‌లెండు ప్రభుత్వ మప్పుడే జర్మనీ సైన్యాలతో కలసి యుద్ధము చేస్తూవుంది. జపాను ప్రభుత్వము సమయముకోసము కాచుకొనియున్నది. ఈ ప్రభుత్వాలన్నీ సోవియటు రష్యామీద యుద్ధము చేయటానికి కారణం ప్రపంచములోని అన్ని దేశాల పీడిత ప్రజా సామాన్యము తరఫున సోవియటు రష్యా నిలిచియుండటమే. బ్రిటన్ అమెరికా ప్రభుత్వాలు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ చేస్తూవున్న జర్మనీతో యుద్ధము సాగిస్తూనే ఉన్నాయి. పసిఫిక్ సముద్రములో జపాన్ విజృంభణను అరికట్టడానికి యత్నిస్తున్నాయి. కాని సోవియట్ రష్యా సహాయం లేనిదే అమెరికా ఇంగ్లండులు కలసికూడ దీనిని సాధించలేవు. కారణం రష్యా చేతులలో జపాను ఆయువుపట్టుండుటే. బ్రిటిషు అమెరికా ప్రభుత్వాలు జర్మనీ, జపాను, ఇటలీ దేశాలలో తమతో పోటీచేయుని, లోబడిఉండే, పెట్టుబడిదారిప్రభుత్వాలు ఏర్పడేవరకు పోరాడవచ్చు. తరువాత పెట్టుబడిదారీ ప్రభుత్వాలు ఐక్యమై సోవియట్ రష్యాతో యుద్ధాన్ని కొనసాగించవచ్చు. ప్రస్తుత రష్యా - జర్మనీ యుద్ధము వల్ల బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు ఊపిరిసలుపు

కొని తమసైనికబలాన్ని వృద్ధిపరచుకొనుట కవకాశం గలిగింది. నాజీజమ్‌ను సర్వనాశనం చేయటానికి సోవియట్ సాగించుచున్న యుద్ధానికి మేము సర్వవిధాల తోడ్పడుచున్నామని, ముందు తోడ్పతామని చర్చిల్, రూజువెల్టు ప్రభృతులు బాకా లూదుతున్నారు. ఇంతవరకు చెప్పుకోదగ్గ సహాయమేమియు లేదు. ఈ ప్రభుత్వాలు నిజంగా సహాయం చేయాలంటే పడమటి రంగములో యుద్ధాన్ని తీవ్రతరంజేసి ఫ్రాన్సు, నార్వే మొదలైన ఆక్రమిత దేశాలలోని విప్లవశక్తుల సహకారంతో నాజీ ప్రభుత్వంపై దెబ్బకొట్టాలి. ఆ చిహ్నలేమియు కనిపించుట లేదు. ఈ ప్రభుత్వాలు జర్మనీలో నాజీ ప్రభుత్వంమారి, తమ కనుకూలమైన ప్రభుత్వము వచ్చిందాకా రష్యాకు తోడ్పడుచున్నామని ప్రజల సహాయంతో తమ బలాన్నభివృద్ధిచేసికోవచ్చు. విప్లవశక్తులు విజృంభించే కొద్దీ, యీ ప్రభుత్వాల సోవియట్ వ్యతిరేక చర్యలు పెచ్చుపెరుగుతాయి. పెట్టుబడిదారీ దేశాలలోని పీడిత ప్రజాసామాన్యం విప్లవాలకు సిద్ధమై, పెట్టుబడిదారి విధానాన్ని రూపుమాపి తమ కొరకు పోరాడుతూవున్న సోవియట్ రష్యాతో సంపూర్ణ సహకారము చేస్తుంది. జర్మనీ ఆక్రమిత దేశాలలో విప్లవ పరిస్థితులు లేర్పడేవరకు, జర్మనీ సైన్యం దాడులలో బలహీనడేవరకు, సోవియటు రష్యా తిరుగదాడిని సాగింపదు.

అంత్య

ఈ యుద్ధాన్ని చి
టానికి కేవలం సైనిక బ
కున్న నైతికబలం, జర్మనీ
పెట్టుబడిదారీ దేశాలలో
లపై తిరుగుబాటు మా
ములో విప్లవావకాశా
శము. ప్రపంచములోని
మైన కార్మికో ద్య
సోషలిష్టు కమ్యూనిష్టు
నికి పట్టుకొమ్మయి, ప్రపంచ శ్రమజీవుల వుద్యమాలకు అండగా నిలచిన రష్యాపై దురాక్రమణ సాగుతూవుంటే, ప్రపంచ కార్మిక వర్గము, శ్రమజీవులు కళ్లుమూసుకుంటారా? రష్యా తన విదేశాంగ నీతిని జయప్రదంగా సాగించటానికి రష్యా ప్రజల ఐక్యతమీద, ఎర్రసైన్యబలం మీద, ప్రపంచ శ్రమజీవుల సానుభూతి సహకారాలమీద మాత్రమే ఆధారపడి యున్నదనే విషయాన్ని స్టాలిన్ మహాశయుడు 18వ సోవియటు రష్యా కమ్యూనిష్టు మహాసభనుండి 1937 లో ప్రపంచానికి చాటాడు.

సోవియటు సైనిక బలాన్ని గురించి సోవియటు అంత్య విజయాన్ని గురించి అమాయక ప్రజలలో అనుమానాలను ప్రవేశపెట్టడానికి పెట్టుబడిదారుల రేడియోలు, పత్రికలు

న్నాయి. “మూడు నెలలకాలం బుల్లిఫిన్‌లెండు మీద యింత రష్యా యుద్ధము చేసిందంటే యీయుద్ధములో ఎలా గెలుస్తుంది? పైగా జర్మనీ అనేక దేశాల నాక్రమించి బలపడివున్నది. అలాంటి దేశాన్ని జయించటం సాధ్యమా?” ఇది పెట్టుబడిదారీ ప్రచారశాఖాధోరణి. సోవియటు రష్యా ఫిన్‌లెండు ప్రభుత్వముమీద యుద్ధము సాగించుతూ ఫిన్‌లెండు ప్రజల సానుభూతిని సంపాదించింది. ఫిన్‌లెండు ప్రభుత్వం యితర ప్రభుత్వాల పెట్టుబడితో రష్యాకు వ్యతిరేకముగా ప్రపంచములోకల్లా గొప్పదైన “మానరహీం” కోటలవరుసను నిర్మించింది. కెరేలియన్ యిస్త్మస్ రాష్ట్రాన్ని మందుగుండు సామానుతో కూరివేసింది. ఇటలీ, ఫ్రాన్సు, బ్రిటను మొదలైన పెట్టుబడీదారీ దేశాలు మారణ ఆయుధాలను సైనిక నిపుణులను ఫిన్‌లెండు ప్రభుత్వానికి పంపాయి. సోవియటు రష్యా ఫిన్‌లెండు ప్రజాసామాన్యానికి దెబ్బ తగులకుండా ప్రజలకు నాటకాలు తదితర ప్రదర్శనాలవల్ల ఆ యుద్ధముయొక్క నిజస్వరూపాన్ని తెలుపుతూ వారిసానుభూతిని సంపాదించుతూ యీయుద్ధాన్ని సాగించింది. నాజీజర్మనీలాగ ప్రజాసామాన్యాన్ని యుద్ధములో నాశనము చేయడం సోవియటు సిద్ధాంతానికి విరుద్ధం. ప్రపంచములో మొట్టమొదటి సారిగా కోటలను భేదించి వెళ్ళినది రష్యా అరుణ సైన్యమే. “మానరహీం” దుర్గశ్రేణిని భేదించటములోను, నైసర్గిక స్వరూపం, వాతావరణం వ్యతిరేకముగా వున్నప్పటికి యుద్ధాన్ని

యాంత్రసైన్యం జయప్రదంగా సాగించటములోను, ప్రదర్శించిన నైపుణ్యాన్ని, చాకచక్యతను, వ్యూహారచనలలోని బుద్ధిసూక్ష్మతను అప్పుడే అమెరికా మొదలైన పెట్టుబడిదారీ దేశాల మిలిటరీ విలేఖరులుకూడా వేనోళ్ళ పొగిడారు. ఫిన్‌లెండు ప్రభుత్వం ఆరునెలల కాలం ఫ్రాన్సు, బ్రిటను ప్రభుత్వాలు యిదివరకు పంపిన సహాయంతో యుద్ధాన్ని సాగిస్తానని ప్రకటించింది. కాని మూడునెలలకే ఫిన్‌లెండు ప్రభుత్వం పాదాక్రాంతమైంది. ఇది సోవియట్ రష్యా సైన్యాల చాకచక్యమువల్లనే సాధింపబడ్డది.

ఇక జర్మనీ ఆక్రమించిన దేశాల సహకారంతో యుద్ధము సాగిస్తూవుంది కాబట్టి సోవియట్ రష్యా జయించటం సాధ్యంకాదు అనే ప్రశ్నకు ఆక్రమిత దేశాలలోని ప్రజోద్యమాలవంక చూస్తే సమాధానము వస్తుంది. ఫ్రాన్సు నావికాబలంలో కొంత బ్రిటను పంచుకొంది. డచ్చి నావికాబలాన్ని బ్రిటను సంపూర్ణముగా స్వాధీనము చేసుకుంది. పోలెండు సైనికబలం జర్మనీతో యుద్ధములోనే మూడువంతులు నాశనమైంది. ఇది అయిదు లక్షల జర్మనీ సైన్యాన్ని బలిగొన్నది. ఈ ఆక్రమిత దేశాలలోని ప్రజాసామాన్యం రహస్యంగా జాతీయోద్యమాలను సాగిస్తూ నాజీ ప్రభుత్వాన్ని రూపుమాపటానికి కాచుకొనియున్నది. నాజీ దుండగాలు హెచ్చినకొలదీ ప్రజల అసంతృప్తి సంఘటితమై, ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలలోకి దింపుతూంది. జర్మనీ ప్రజలలోనే యీ రహస్య యుద్య

మం విపరీతాభివృద్ధిని పొందుతూంది. నాజీప్రభుత్వం నలభై లక్షలమంది పోలెండు ప్రజలను మారణయంత్రాలకు గురిచేసి, విదేశాలకు తరిమివేసి నాశనము చేసింది. పోలెండు ప్రజల ఆస్తులను, ఫ్యాక్టరీలు, షాపులు, ఎస్టేట్లు మొదలగువాటిని నాజీల కమ్మి యుద్ధ నిధిని సంపాదిస్తూంది. పోలెండు, రుమేనియా, బల్గేరియా ప్రజలు పండించిన పంటను నాజీలు దోచుకోవాలని ప్రయత్నం చేస్తే రైతులు తగలబెట్టివేశారు. వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. నూరు రూపాయలు పెట్టితేగాని ఒక బూటుల జత రాదు. తాము కష్టించి బ్యాంకులో దాచుకొన్న డబ్బును కూడా ప్రభుత్వం వారానికి ఇరవై రూపాయలకంటే యివ్వనివ్వదు. ప్రజలు ప్రతి క్షణము నాజీ దుండగాలను యెదుర్కోవలసివస్తుంది. ఈ ప్రజల నిరాశ అసంతృప్తి, యిట్టివారి కాశాజ్యోతియైన రష్యాపై వారి ప్రేమ ఆదరాలు సాహసకార్యాలకు పురిని దింపుతున్నాయి. అప్పుడే రుమేనియా సైన్యదళాలు కొన్ని నాజీ జర్మనీ దళాలను యెదుర్కొంటున్నాయి. జెకోస్లోవేకియాలో స్కోడావర్క్సుకు సంబంధించిన ఫ్యాక్టరీలు కార్మికులచేత నాశనం చేయబడుతున్నాయి. బల్గేరియా, రుమేనియా, పోలెండు మొదలైన దేశాల రైతులు తమ పంటను నాజీల చేతులో పడకుండా నాశనము చేస్తున్నారు. ఫ్రాన్సు, నార్వేలలోని కమ్యూనిస్టు ఉద్యమము దినదినాభివృద్ధిని పొంది విప్లవానికి తయారైంది. సైనికులతో నిండిన రైలుబండ్లు పడగొట్టబడి నాశనము చేయ

బడుతున్నాయి. అన్ని ఆక్రమిత దేశాలలోను, ఇటలీలోను యీ పని మామూలైంది. ఆక్రమిత దేశాలవల్ల నాజీ జర్మనీ సంపాదించగల్గిన లాభముకంటే నష్టమే అధికంగా వుంది. ఈ నష్టం క్రమాభివృద్ధిని పొందుతూంది. ఈ విప్లవ జ్వాలలు యూరపునంతా అల్లివేస్తున్నాయి.

సోవియటు రష్యా విజయాని కాధారాలు ప్రపంచ శ్రామికుల యుద్యమం, సోవియటు ప్రజల ఐక్యత, యెర్ర సైన్యం.

వివిధ దేశాలలోని కమ్యూనిస్టు పార్టీలు ప్రజాపుద్యమాలు సోవియటు రష్యా విజయాన్ని హృదయపూర్వకంగా కాంక్షిస్తూ, తదనుగుణ్యంగా సామ్రాజ్యవాదం, ఫాసిజాలకు వ్యతిరేకంగా తమ ఉద్యమాలను సంఘటిత పరుచుకుంటున్నాయి. రష్యా ప్రజల ఐక్యతను గురించి వేరే చెప్ప నవసరము లేదు. రష్యాలో రెండో వర్గము లేదు. అంతా శ్రమజీవులే. ఐక్యతతో జయాన్ని సాధించటానికి అంతా బద్ధకంకణులైనారు. సోవియటు రష్యా తూర్పురంగములోని సైనికబలం నాజీ బలానికి రెట్టింపున్నా, దూరప్రాచ్యరంగములోని సైనికబలం జపాను సైనికబలానికి రెండింతలు వున్నట్లు మాక్సు వెర్నర్ మహాశయుడు నిరూపించాడు. పైగా కమ్యూనిస్టు పద్ధతితో సాగించబడుతూన్న గొరిల్లా యుద్ధాన్ని జపాను సైన్యం చైనాలో రుచి చూచింది. నాజీ సైన్యం యిప్పుడు రష్యాలో రుచి చూస్తుంది. నాజీ నియంత హిట్లరు యిదివరకే, రష

బలాన్ని గుర్తించాడు. 1936 లో లార్డు లండన్‌డెరీ సందర్శిస్తూ యిలా చెప్పాడు, "రష్యా విమానబలం ప్రపంచములోకల్లా బలిష్టమైంది. చాలా గొప్పది కూడాను. రష్యా సైన్యం అన్ని సైన్యాలకంటె గొప్పది. ఇది అజేయమైంది." ఈ 'అజేయమైన సైన్యం' మీద హిట్లరు తన నాయకత్వం క్రింద యుద్ధాన్ని ప్రకటించడం దేనికనే ప్రశ్న వస్తుంది. నిరంకుశ పరిపాలన క్రింద క్రుంగిపోతున్న ప్రజాసామాన్యంలో విప్లవ జ్వాలలు ఒక వంక రేకెత్తుతున్నాయి. రెండవవైపు సోవియటు ... పెంపొందుతూంది ఈ అభివృద్ధి నాజీ ...ంది. ఈ యుద్ధాన్ని ప్రపంచానికి తీసుకొచ్చి ...న్యం అజేయమైందే. ప్రపంచ శ్రామికుల ...టు రష్యా విజయాన్ని సాధిస్తుంది.

END OF
TITLE